

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 261 ఆదివారం 20 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

### సొంత నియోజకవర్గంలో
## పవన్ కల్యాణ్ పర్యటన



- పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్
- రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్‌కు శ్రీకారం
- మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

**అమరావతి**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియో జకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సోమవారం, - మిగతా3లో

## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం



- 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు'
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ
- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా

### నీటి వనరుల నిర్వహణపై
# ప్రత్యేక దృష్టి

- రాష్ట్రంలోని 513 మండలాల్లో కరవు
- అధికారుల ప్రాథమిక అంచనా
- వర్షాభావ పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు
- సూక్ష్మ సేద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలిచ్చారు.
- పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి



**అమరావతి**

ఏపీలో 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి హై అలర్ట్ ప్రకటించారు. రైతు పంటకు భరోసా, ప్రజలకు నీటి భద్రతే లక్ష్యంగా సీఎం ముందస్తు యాక్షన్ ప్లాన్‌కు దిశానిర్దేశం చేశారు. వర్షాభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి అక్టోబర్ 1న కరవు మండలాలను ప్రకటించాలని ఆదేశించారు. పంట నష్టం రాకుండా ఇప్పటి నుంచే చర్యలు మొదలు పెట్టాలని, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని తాగునీటి ఎద్దడి రాకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు రాష్ట్రంలో నెలకొన్న కరవు ముప్పుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ వ్యాప్తంగా కరవు ప్రభావాన్ని ఎప్పటికప్పుడు - మిగతా3లో



## దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

- విద్యార్థులు ప్రశ్నించడం ఆ సిస్టమ్‌కు ఇష్టం లేదు
- ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు
- ఛాత్రోం కీ గూంజ్ ప్రచారంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశమంతా ఒక వ్యవస్థ చేతిలో బందీగా ఉందని ఆరోపణలు
- విద్యార్థులు ప్రశ్నిస్తున్నందుకు ఆ సిస్టమ్ వారిని భయపెడుతోందన్న కాంగ్రెస్ నేత

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

- తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోం
- నగదు మాత్రమే తీసుకుంటాం
- రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే






## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోభాల్
- దేశం అద్భుతమైన భవిష్యత్తు వైపు అడుగులేస్తోందని వెల్లడి
- 2047 వరకు ఉన్న సమయం నిజమైన 'అమృత కాలం' అని వ్యాఖ్య



## నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం!
- దేశాన్ని వీడుతున్న నైరుతి రుతుపవనాలు
- సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి తిరోగమనం ప్రారంభం
- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఐఎండీ ప్రకటన

### త్వరలో విశ్వనగరంగా
# విశాఖ




- 28,445 కుటుంబాలకు యాజమాన్య హక్కులు
- లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్‌లను పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు
- దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ

**విశాఖపట్నం**

కూడు, గూడు, గుడ్డ అనే ఎన్టీఆర్ నినాదాన్నే తాము విధానంగా మార్చుకుని పేదలందరికీ నివాస వసతి కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28 వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలను చంద్రబాబు అందించారు. లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించి సుభాకాంక్షలు తెలియజేశారు. వేల మంది ప్రజలకు ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తున్న ఈరోజు తన జీవితంలో మర్చిపోనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా జీవితం ధన్యమైంది, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తున్నా. 11 మండలాలకు చెందిన 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మీరు ఉండే ఇళ్లపై సర్వహక్కులు ఇకనుంచి మీవే. పేదలకు పట్టాభిషేకం - మిగతా3లో



## టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

- బెంగాల్ ఉపఎన్నికల్లో టీఎంసీ పేరు, గుర్తు వాడొద్దన్న ఈసీ
- ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం

## స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం..



- 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం
- ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనేది ముఖ్యం కాదన్న మనోహర్
- కచ్చితంగా విజయం సాధించే స్థానాల్లో పోటీ చేయడమే ముఖ్యమని వ్యాఖ్య
- పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నారని వెల్లడి

## పులివెందులలో మారుతోన్న సీన్

**కడప :** పులివెందుల అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని కోట. అక్కడ ఏ గొడవలు జరిగినా, రాజకీయ ఘర్షణలు చోటుచేసుకున్నా అది కేవలం వైసీపీలోని అంతర్గత వర్గాల మధ్యనే సాగేది. ప్రత్యర్థి పార్టీల ఉనికి నామమాత్రంగానే ఉండటంతో, నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ చెప్పిందే వేదంగా చెల్లుబాటు అయ్యేది. అయితే 2024 ఎన్నికల ఓటమి తర్వాత పులివెందులలో సీన్ పూర్తిగా మారిపోయింది. దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యం చలాయించిన వైసీపీ నాయకులు ఇప్పుడు సైలెంట్ కావడం, చాలామంది దారి చూసుకోవడం లేదా పక్కకు తప్పుకోవడంతో అక్కడ వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయిలో అడుగంటిపోతోంది.వైసీపీ ఓటమితో ఉత్పన్నమైన ఖాళీని భర్తీ చేస్తూ పులివెందులలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీయే ప్రధాన శక్తిగా అవతరించింది. అయితే, పార్టీ బలోపేతమవుతున్న కొద్దీ స్థానిక నేతల మధ్య ఆధిపత్య పోరు పెరుగుతోంది. టీడీపీలోని వేర్వేరు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. గణేష్ మండపం వద్ద జరిగిన వివాదం, తదనంతరం సాగిన కాల్పుల కలకలం, వాహనాల ధ్వంసం ఘటనలు కూడా టీడీపీలోని ఆధిపత్య రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచాయి.పుష్పనాథ్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి వర్గాల మధ్య సన్మానం వివాదంతో మొదలైన రచ్చ చివరకు గాల్లోకి తూటాలు పేలే వరకు వెళ్లాయి. పులివెందులలో తిరుగులేదని భావించిన వైసీపీ నేతలు ఈ గొడవలన్నింటినీ చూస్తూ మౌనం వహించడమే ఆ పార్టీ ప్రస్తుత దుస్థితికి అద్దం పడుతోంది.

## స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందని, వందకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధిస్తామని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఈరోజు పర్యటించిన ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో ఏవైనా పొరపాట్లు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్థానిక వార్డుల వారీగా బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనే సంఖ్య కంటే, గెలిచే బలం ఉన్న స్థానాల్లో నిలబడి కచ్చితమైన విజయం సాధించడమే ప్రాధాన్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ్టి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నారని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాజకీయాల్లో అనుభవమే అసలైన పాఠమని పేర్కొంటూ, జీవీఎంసీ పరిధిలో గతంలో గెలిచిన, రెండో స్థానంలో నిలిచిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేవలం టికెట్ వస్తే సరిపోదని... ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కేడర్ నిరంతరం శ్రమించాలని నిర్దేశించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐక్యత వల్లే రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కొండంత భరోసా లభించిందని, ఉత్తరాంధ్రకు వస్తున్న భారీ ప్రాజెక్టులే దీనికి నిదర్శనమని చెప్పారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని తెలిపారు.

# జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పిలుపులు, వేస్తున్న పావులు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆయన సాగిస్తున్న సుదీర్ఘ పోరాటంలో.. అనూహ్యంగా అధికార కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఎన్ని రకాల వివరణలు ఇచ్చినా, గణాంకాలు ముందుంచినా డీఎస్సీపై తన ఆరోపణలకే కట్టుబడి ఉన్న జగన్.. ఈ క్రమంలో టీడీపీతో సాగుతున్న కూటమి నుంచి బీజేపీ, జనసేన తక్షణమే బయటకు రావాలి అని డిమాండ్ చేయడం వెనుక ఎలాంటి వ్యూహం ఉందనేది ఆసక్తికరంగా మారింది.గత కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పెద్దలతో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం బహిరంగ రహస్యమే. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలోకి వచ్చాక కానీ ఆయన కేంద్ర ప్రభుత్వంపై లేదా ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు చేసిన దాఖలాలు లేవు. అలాంటి జగన్, ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి నుంచి బీజేపీ, జనసేన వైదొలగాలని గొంతు ఎత్తడం వెనుక ప్రధానంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే పెద్ద వ్యూహం దాగి ఉందనేది పొలిటికల్ ఎనలిస్ట్‌ల ప్రాథమిక అంచనా. 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్లే వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా భవిష్యత్ సమరాల నాటికి ఈ బంధంలో చీలికలు తెస్తే తప్ప, రాజకీయంగా కోలుకోవడం కష్టమనే ఆలోచనతోనే జగన్ ఈ డిమాండ్‌ను తెరపైకి




తెస్తున్నారని భావించవచ్చు.డీఎస్సీ వివాదాన్ని కేవలం విద్యాశాఖ , టీడీపీ ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే కాకుండా, మొత్తం కూటమి ప్రభుత్వ నైతిక వైఫల్యంగా చిత్రించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని మండిపడుతున్న ఆయన, ఈ పాపంలో బీజేపీ, జనసేనలు కూడా భాగస్వాములు కాకూడదంటే వెంటనే బయటకు రావాలని నైతిక ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల్లో అంతర్గత అనుమానాలను, విభేదాలను రేకెత్తించడం ద్వారా టీడీపీని ఒంటరిని చేయాలనేది జగన్ వ్యూహంలో భాగం. ఇటీవల క్రాక్రోచ్ కామెంట్స్, పోరాట వ్యూహాలపై జగన్ మాట్లాడిన తీరును చూస్తే.. ఇది కేవలం కూటమిని విచ్ఛిన్నం చేసే వ్యూహమే కాకుండా, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీపై కూడా పూర్తిస్థాయిలో వ్యతిరేక గళం విప్పడానికి ఇస్తున్న ముందస్తు సంకేతామా అనే కోణంలోనూ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కేంద్రంతో మైత్రిని కొనసాగించినా తమకు దక్కిన రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని, ప్రతిపక్షంగా నిలదొక్కుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒకేసారి విరుచుకుపడటమే ఏకైక మార్గమని వైఎస్ఆర్‌సీపీ భావిస్తూ ఉండవచ్చు.ఈ విమర్శలు ఫలిస్తాయా అంటే ఆచరణలో అది సాధ్యపడేలా కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన, కేంద్రంలోని బీజేపీ నాయ కత్వం టీడీపీతో అత్యంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాయి. జగన్ చేస్తున్న ఈ డిమాండ్లను కూటమి నేతలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, క్యాడర్‌లో ఉత్సాహం నింపడానికి జగన్ ఆడుతున్న మైండ్ గేమ్ ఇది తప్ప, దీనివల్ల కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశం శూన్యమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. డీఎస్సీ అక్రమాల నెపంతో కూటమి పునాదులను కదిలించేందుకు జగన్ చేస్తున్న ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి. ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి.

# రచ్చకెక్కిన వైసీపీ పాలిటిక్స్

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ సొంత పార్టీ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేయడం శ్రీకాకుళం జిల్లా వైసీపీ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. తమ్మినేని సీతారాం రాజకీయ జీవితానికి ముగింపు ఉండదని, కేవలం విరామాలు మాత్రమే ఉంటాయని వ్యాఖ్యానించిన ఆయన, జిల్లా పార్టీ అధ్యక్షుడి పనితీరుపై నిప్పులు చెరిగారు.మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఖండించకపోవడం దారుణమని మండిపడ్డారు. తమ్మినేని సీతారాంకు, టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు మధ్య రహస్య రాజకీయ ఒప్పందం ఉందంటూ వైసీపీ నేతలే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ధర్మాన సోదరులు, కుంభ రవిబాబు, భూడి ముత్యాల నాయుడు వంటి ముఖ్య నేతలు స్పందించకపోవడం దారుణమన్నారు. సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఏనాడూ వివక్ష చూపలేదని, కానీ ఇప్పుడు జిల్లాలో ఒకే కులం ప్రాబల్యాన్ని పెంచేలా పార్టీ సాగుతోందనే చర్చ జరుగుతోందన్నారు. ఆమదాలవలస ఇన్చార్జ్ చింతాడ రవి అభ్యర్థిత్వంపై నాయకుల్లో అభద్రత ఉందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని, కావాలంటే పార్టీ సర్వే నివేదికలను పరిశీలించుకోవచ్చని సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో పార్టీ సీనియర్ నాయకుల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ వైఖరితో పార్టీకి ఏ ప్రయోజనం లేదన్నారు.ఆమదాలవలసలోని తమ నివాసంలో మీడియాతో మాట్లాడిన చిరంజీవి నాగ్.. శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ధర్మాన కృష్ణదాస్ వైఖరి సరిగ్గా లేదని విమర్శించారు. పార్టీకి పెద్దదిక్కుగా చెప్పుకొనే ధర్మాన ప్రసాదరావు తీవ్ర అభద్రతాభావంతో రాజకీయాలు చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడి బాధ్యతలపై ప్రశ్నిస్తూ, స్థానిక ఎన్నికల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను వేదికపై ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ ఖండించకపోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సెప్టెంబర్ 12న త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ సర్వసభ్య సమావేశం నిర్వహించింది. చింతాడ రవి అరెస్టును రాజకీయ పరిణామంగా అభివర్ణించి, తమ్మినేని సీతారాం అరెస్టు కాకపోవడానికి బంధుత్వాలే కారణమని గొర్లె కిరణ్ మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు అయిన కుంబ రవి, సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావులు గొర్లె కిరణ్ కుమార్ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడంలో ధర్మాన కృష్ణదాస్ విఫలమయ్యారని, ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను అడ్డుకోలేకపోయారని విమర్శించారు. కేవలం ఒక కులాన్ని ఆధారంగా చేసుకుని రాజకీయాలు చేయాలనుకుంటే ఆ విషయాన్ని నేరుగా పార్టీ అధిష్ఠానానికి స్పష్టం చేయాలని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాల్లో వైసీపీ ఒక్క సీటూ గెలవదని తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. స్పష్టం చేయాలని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాల్లో వైసీపీ ఒక్క సీటూ గెలవదని తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

# ఆర్థిక రాజధానిగా విశాఖ

**విశాఖపట్టణం :** విశాఖపట్నం భవిష్యత్‌లో మరింత వేగంగా విస్తరించే అవకాశాలున్న నగరంగా మారుతోంది. ఐటీ రంగం, డేటా సెంటర్లు (, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ నగరానికి వచ్చే ప్రజల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు నగరానికి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. దీంతో రాబోయే సంవత్సరాల్లో విశాఖ జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలతో పాటు నగర మౌలిక సదుపాయాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రవాణా, విద్యుత్, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటి లభ్యత వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి వనరులతో భవిష్యత్ అవసరాలను తీర్చడం కష్టమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ విషయంలో సింగపూర్ ) అనుసరిస్తున్న నీటి నిర్వహణ విధానాలను ఉదాహరణగా తీసుకోవచ్చనే అభిప్రాయం ఉంది. సహజ నీటి వనరులు పరిమితంగా ఉన్న సింగపూర్.. వర్షపు నీటిని సేకరించడం, ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం, సముద్రపు నీటిని డీశాలినేషన్ చేయడం వంటి పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తోంది. ముఖ్యంగా నీటి పునర్వినియోగం సముద్రపు నీటిని తాగునీటిగా మార్చే సాంకేతికత ద్వారా అక్కడ నీటి అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సమకూర్చుకుంటున్నారు.

ఈ విధానం విశాఖకు కూడా ఉపయోగపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.విశాఖ చుట్టుపక్కల ఉన్న రిజర్వాయర్లు కూడా నగర నీటి అవసరాలకు ముఖ్యమైన వనరులే. వాటిలో పూడిక తొలగించడం, సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక నిర్వహణ పద్ధతులు అమలు చేయడం ద్వారా నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడంతో పాటు కొత్త నీటి వనరులపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందిపోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరిజలాలను విశాఖకు తీసుకురావడం కూడా భవిష్యత్ నీటి అవసరాలకు ఉపయోగపడే అంశంగా భావిస్తున్నారు. ఈ నీటిని నిల్వ చేసేందుకు నగరం చుట్టూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అదే సమయంలో సముద్రం అందుబాటులో ఉన్నందున పెద్ద స్థాయిలో డీశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చు.తాగునీరు, పరిశ్రమలు, భవిష్యత్ జనాభా అవసరాలను ఒకే ప్రణాళికలోకి తీసుకువచ్చి సమగ్ర వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే నీటి సరఫరాను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణ, రీసైక్లింగ్, రిజర్వాయర్ల ఆధునీకరణ, గోదావరి జలాల వినియోగం, డీశాలినేషన్ వంటి మార్గాలను కలిపి ముందుకు తీసుకెళ్లగలిగితే విశాఖ భవిష్యత్ నీటి అవసరాలకు ముందుగానే సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. వంటి మార్గాలను కలిపి ముందుకు తీసుకెళ్లగలిగితే విశాఖ భవిష్యత్ నీటి అవసరాలకు ముందుగానే సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

## నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

అంచనా వేస్తూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు రాకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులు, వ్యవసాయ రంగంపై సమగ్ర కార్యాచరణ కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో రైతులకు అందుబాటులో ఉన్న సాంకేతిక సేవలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేలా మైక్రో ఇరిగేషన్‌ను విస్తృతంగా అమలు చేయాలని ఆదేశించారు. అన్నదాతలను సూక్ష్మ సేద్యానికి మరింతగా అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏపీఎంఐపీ కింద కర్షకులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి

సాంకేతిక సేవలు రైతులకు సులభంగా చేరేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. పంటలకు నీటి అవసరం, అందుబాటులో ఉన్న వనరులను బట్టి రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యం వైపు అన్నదాతలను మళ్లించే కార్యాచరణను కూడా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. హై రిస్క్ ప్రాంతాల్లో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చారు. విశాఖ తాగునీటి సరఫరాపై చంద్రబాబు ప్రత్యేకంగా అధికారులతో చర్చించారు. నగరంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. బోర్లపై ఆధారపడే ప్రాంతాల్లో అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను నింపేందుకు యుద్ధప్రాతిపదికన చేపట్టగల పనులపై అవకాశాలను పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.

### నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నంబర్ 8 కింద పైప్?లైన్? ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. ఖరీఫ్ సీజన్ 2026కు సంబంధించి ఏపీలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 513 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఇందులో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా, 245 మండలాల్లో మోస్తరుగా ఉన్నట్లు తెలిపారు. కరవు పరిస్థితులపై వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనుంది. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్రస్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలించనున్నాయి. వ్యవసాయశాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పించనుంది. అనంతరం కరవు ప్రతిపాదనలను కలెక్టర్లు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖకు పంపించనున్నారు. ఈ ప్రతిపాదనలకు సెప్టెంబర్ 24ను తుది గడువుగా నిర్ణయించారు. సెప్టెంబర్ 29న రాష్ట్రస్థాయి కమిటీ కరవు ప్రతిపాదనలను పరిశీలించనుంది. కరవు మండలాల గుర్తింపు ప్రక్రియపై అధికారులతో జరిగిన సమీక్షలో ఆరు శాఖల నుంచి వచ్చే సమాచారాన్ని సమగ్రంగా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు అధికారులు చంద్రబాబుకు వివరించారు. వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో వర్షాభావంతో పాటు ఎల్‌నినో ప్రభావం ఉద్యాన పంటలపై ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాల్లో 1357 ఆర్ఎస్‌కేల పరిధిలోని పంటలను హై రిస్క్ కేటగిరీలో గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ క్రమంలో స్పందించిన చంద్రబాబు ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## త్వరలో విశ్వనగరంగా విశాఖ

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం ద్వారా ఇళ్లపై హక్కులు కల్పిస్తున్నాం. పేదలకు సొంతిళ్లు ఉండాలన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పని చేస్తున్నాం. సొంతిల్లు ఉండాలనేది, ప్రతి మనిషి కల. దశాబ్దాల కష్టాలు, అనిశ్చితికి నేటితో ముగింపు పలుకుతున్నాం. మీ ఇళ్లపై ఇకనుంచి వివాదం లేదు, ఎలాంటి భయం లేదు. మీ ఇళ్లపై ఇకనుంచి బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చు.


రాజముద్ర వేసి మీకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. అభ్యంతరం లేని భూముల్లో పట్టాలు ఇస్తున్నాం. పేదలు స్వేచ్ఛగా బతకాలనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇంకా 35 కాలనీల్లోని 10 వేల మంది పట్టాలు కోరుతున్నారు. దేవస్థానానికి చెందిన పంచగ్రామాల్లో 12,149 మందికి పట్టాలు ఇవ్వాలి. మిగతావారికి త్వరగా పట్టాలివ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా. మీకు శాశ్వత చిరునామా కల్పించే బాధ్యత మా ప్రభుత్వానిది" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

"దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ. విశాఖ త్వరలో విశ్వనగరంగా మారుతుంది. మీరంతా గర్వంగా చెప్పుకునేలా విశాఖను మారుస్తున్నాం. అల్లూరి విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయి. టూరిజం, లాజిస్టిక్స్ హబ్‌గా విశాఖ మారనుంది. పోలవరం ఎడమ కాలువ త్వరలో విశాఖకు వస్తుంది. చంద్రబాబు విశాఖకు హైవేలు, పోర్టులు, విమానాశ్రయాలు వచ్చాయి. ఈ రెండేళ్లలో విశాఖకు 91 ప్రాజెక్టులు వచ్చాయి. ఈ విశ్వనగరంలో ప్రతి పేదవాడికీ భాగస్వామ్యం ఉండాలి."

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కల్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునీకీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి–తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక



ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కమల్ అమృత్ వాణి-261



పరిశ్రమేణ లభతే కౌశలం కౌశలేన చ సిద్ధయః
అభ్యాసేనైవ దక్షత్వం న హి జ్ఞానం క్షణాద్భవేత్ ॥

తాత్పర్యం. ఏ రంగంలోనైనా నైపుణ్యం ఒక్క రోజులో రాదు.నిరంతర సాధన మనలో సామర్థ్యాన్ని పెంచుతుంది.మొదట కష్టంగా అనిపించిన పని అభ్యాసంతో క్రమంగా సులభమవుతుంది. తప్పులు మనకు మార్గదర్శకులై మరింత మెరుగ్గా చేయడం నేర్పుతాయి.ప్రతిభకు సాధన తోడైతే నైపుణ్యం వికసిస్తుంది. అందుకే "నాకు రాదు" అని ఆగిపోకుండా "నేరుచ్కుంటాను" అనే సంకల్పంతో ముందుకు సాగాలి.

- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ఉద్యాన పంటలకు యాజమాన్య పద్ధతులు







-చీని తోటల్లో వీడ్ మ్యాట్, ఫారం పాండ్ల ఏర్పాటుతో తేమ సంరక్షణ

వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉద్యాన పంటలు బెట్ట పరిస్థితులకు గురవుతున్న నేపథ్యంలో రైతులు నీటి ఎద్దడిని తట్టుకునేందుకు తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలని వేంపల్లె ఉద్యాన అధికారి జి. రాఘవేంద్రరెడ్డి సూచించారు. శనివారం అమ్మగారిపల్లె గ్రామంలో చీని, అరటి, ఉల్లి పంటలను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.చీని తోటల్లో చెట్ల మొదళ్ల వద్ద వీడ్ మ్యాట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూమిలోని తేమ ఆవిరైపోవడాన్ని తగ్గించి ఎక్కువ కాలం తేమను నిల్వ చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా పాదుల్లో కలుపు మొక్కల పెరుగుదలను కూడా నియంత్రించవచ్చని తెలిపారు. వీడ్ మ్యాట్‌కు ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీ లభిస్తుందని, ఒక్కో చెట్టుకు సుమారు రూ.120 ఖర్చు కాగా రూ.60 వరకు సబ్సిడీ అందుతుందని వివరించారు.బోర్లలో ప్రస్తుతం లభిస్తున్న పరిమిత నీటిని ఫారం పాండ్లలో నిల్వ చేసుకుని తోటలకు వినియోగించుకోవాలని సూచించారు. ఫారం పాండ్ల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా రూ.90 వేల వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. 20 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు, మూడు మీటర్ల లోతుతో గుంతను ఏర్పాటు చేసి 500 మైక్రాన్ల జియో మెంబ్రేన్ పట్టా వేసుకోవాలని సూచించారు.అత్యవసరంగా డ్రిప్, స్ప్రింక్లర్లు అవసరమైన రైతులకు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా రాయితీపై పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.అమ్మగారిపల్లెలో నెలకొన్న నీటి ఎద్దడి పరిస్థితులను ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వానికి నివేదించినట్లు రాఘవేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు పాములూరు రైతు సేవా కేంద్ర సహాయకురాలు సుబ్బమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ కార్యక్రమం




పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల,పులివెందుల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జంతు శాస్త్రం డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ యు. శ్రీనిత విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో రక్త గ్రూపుల ప్రాధాన్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో కళాశాలలో విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రక్తంలోని వివిధ గ్రూపులు, ముఖ్యంగా ఏ, బి ,ఏ బి , ఓ రక్త గ్రూపులు మరియు ఆర్ హెచ్ పాజిటివ్, ఆర్ హెచ్ నెగిటివ్ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి, వారి రక్త గ్రూపులను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించారు. ప్రతి విద్యార్థి తన రక్త గ్రూపును తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపారు. రక్తదానం యొక్క ప్రాముఖ్యత, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం గురించి కూడా విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వినోదమ్మ , ప్రవళిక, సువర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ౦న రక్త గ్రూపును తెలుసుకుందాం -- అవసరమైనప్పుడు ప్రాణాలను కాపాడుదాం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# పులివెందుల మున్సిపల్ చైర్మన్లు అంతా డమ్మీలే, పెత్తనమంతా ఆయనదే:

-నాడు నామినేషన్లు చింపి ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర మీది...

-ఈసారి పులివెందులలో కూటమిదే గెలుపు

-జనసేన భరత్ రెడ్డిలి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19

పులివెందులలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయని టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వాన్ని దండుపాళ్యం బ్యాచ్" అని వైసీపీ నామినేటెడ్ కౌన్సిలర్లు విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు తెలియజేస్తూ గతంలో రుక్మిణీ దేవి నుండి నేటి వరప్రసాద్ వరకు చైర్మన్లంతా డమ్మీలుగానే మిగిలారని, మున్సిపాలిటీపై పెత్తనమంతా వైఎస్ మనోహర్ రెడ్డిదేనని ఆరోపించారు. 2021 స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థులను భయపెట్టి, నామినేషన్ పత్రాలు చింపిన వైసీపీ నాయకులే నిజమైన దండుపాళ్యం బ్యాచ్ అని ఆరోపించారు. జనసేన అభ్యర్థి మాదాసు యువరాజు ఇంటికి వెళ్లి రాత్రి వేళ బెదిరించి బి-ఫామ్ లాక్కున్నారని పేర్కొన్నారు. జడ్పీటీసీగా నామినేషన్ వేసిన తనను అర్ధరాత్రి కడపకు తీసుకెళ్లి, కుటుంబాన్ని చంపుతామని బెదిరించి నామినేషన్ విత్‌డ్రా చేయించారని గుర్తుచేశారు. పోటీ చేసి గెలిచే ధైర్యం లేకనే నాడు బెదిరింపులతో ఏకగ్రీవాలు చేసుకున్నారని, ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పులివెందులలో ఇన్నిసంవత్సరాలుగా అధికారంలో ఉన్నా తాగునీరు, రోడ్ల సమస్యలను వైసీపీపరి ష్కరించలేకపోయిందని మండిపడ్డారు. రాబోయే పులివెందుల మున్సిపాలిటీ



ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసాద్, మాదాసు యువరాజు, బాబావల్లి, ఉమర్ మరియు జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది

# గణేష్ మండపాల వద్ద సీఐ పరిశీలన







-ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించాలి: సీఐ నరసింహులు సూచన

వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):

గణేష్ విగ్రహాల నిమజ్జన బందోబస్తు విధుల్లో భాగంగా వేంపల్లె సీఐ నరసింహులు శనివారం పట్టణంలోని పలు గణేష్ మండపాలను పరిశీలించారు. శ్రీరామ్‌నగర్, అమ్మవారిశాల, బీదలమిట్ట, గాంధీ రోడ్డు, బలిజ వీధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు .నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని సీఐ సూచించారు. నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ, నిమజ్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు పోలీసు శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఎస్ సి కాలనీకి తాగునీటి సరఫరా ప్రారంభంలి





సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 19

సింహాద్రిపురం మండల కేంద్రంలోని ాజ కాలనీలో గత నాలుగేళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. జల జీవన్ మిషన్ ద్వారా ఏస్ సి కాలనీకి తాగునీటి సరఫరా ప్రారంభమైంది. ఈ రోజు కూటమి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో తాగునీటి సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల సింగిల్ విండో అధ్యక్షుడు పీజీ గోపాల్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, పుల్లప్ప హరి తదితరులు పాల్గొన్నారు. గత నాలుగేళ్లుగా తాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఎస్ సి కాలనీ ప్రజలకు జల జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆటస్థలంలో పిచ్చి మొక్కలు తొలగింపు

-ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో పరిశుభ్రత కార్యక్రమం

వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):




రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. క్యాంపస్‌లోని ఆటస్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి వాలంటీర్లు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. దీప్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆటస్థలాలను స్వయంగా శుభ్రపరచుకోవడం ద్వారా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు కలిసికట్టుగా పాల్గొనడం ద్వారా వారిలో సత్సంబంధాలు, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థి వాలంటీర్లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ వి. రవికుమార్, డీన్ అకడమిక్స్ డి. రమేష్ కైలాస్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. దీప్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు అరుణ్ కుమార్ రెడ్డి, కోటేశ్వరి, తిరుపతి రెడ్డి, సుబ్బరాయుడు, గోవర్ధన్, సత్యానంద రామ్, అనిత, డాక్టర్ కొణప్ప, డాక్టర్ రత్నకుమారి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటస్థలాన్ని శుభ్రం చేశారు.

# నీట్‌లో సత్తా చాటిన చైతన్య పూర్వ విద్యార్థిని

-478 మార్కులతో అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు



వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):

నీట్-యూజీ పరీక్షలో వేంపల్లె శ్రీ చైతన్య పాఠశాల పూర్వ విద్యార్థిని చెర్లోపల్లి హర్షిత ప్రతిభ కనబరిచారు. నీట్‌లో 478 మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు.హర్షిత సాధించిన విజయంపై శనివారం పాఠశాల యాజమాన్యం ఆమెను అభినందించింది. పాఠశాలలో విద్యనభ్యసించిన అనంతరం పట్టుదలతో కృషి చేసి వైద్య విద్యలో సీటు సాధించడం గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.హర్షిత విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతరం కష్టపడితే ఉన్నత విజయాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం





కదిలించే వార్త పెనుకొండ సెప్టెంబర్ 19:

పెనుకొండ: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించి, పూలమాల వేశారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బహుజన చైతన్య వేదిక నాయకులు తెలిపారు. అంబేద్కర్‌పై రాసినట్లు పేర్కొంటున్న 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని రద్దు చేయాలని, సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, బహుజన చైతన్య వేదిక నాయకుడు శివరామకృష్ణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన స్వతంత్ర న్యాయవ్యవస్థ అంబేద్కర్ గౌరవాన్ని, కోట్లాది మంది అంబేద్కర్ అభిమానుల ఆత్మగౌరవాన్ని కాపాడిందన్నారు. దేశంలో శతాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, దురాచారాల నుంచి విముక్తి కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని, జై భీమ్ నినాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే దేశంలో ప్రజల హక్కులు, స్వేచ్ఛలు కాపాడబడతాయని తెలిపారు. భవిష్యత్తులో అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు లేదా రచనలు చేసే పరిస్థితులు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, తెలంగాణ ప్రభుత్వాలను ఆయన కోరారు. అంబేద్కర్ అభిమానులు, ఇతర వర్గాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తే పరిస్థితులకు కారణమయ్యే చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవాధ్యక్షుడు యంగ్ ఇండియా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రామాంజనేయులు, రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఆంద్రూస్, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, కొండంపల్లి హనుమంతు నాయక్, కోనాపురం కొల్లప్ప, కోనాపురం మారుతి, మంగాపురం లక్ష్మణ్, తిమ్మాపురం నరసింహులు, పెనుకొండ మండల అధ్యక్షుడు నాగులూరు శివ, జిల్లా గౌరవ సలహాదారు రంగేపల్లి కదిరప్ప, ఎస్సీ కాలనీ యువత రాజులు, రాజశేఖర్, చిన్మంతూరు నారాయణప్ప, చల్లపల్లి ఓబుళపతి, సానిపల్లి చక్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఘనంగా జరిగిన శ్రీ సిద్ధి బుద్ధి అమ్మవారల ఒడి బియ్యం కార్యక్రమం









**అనంతపురం కదిలించే వార్త సెప్టెంబర్ 19**

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా జీసస్ నగర్ లోని వినాయక మండపంలో గల సిద్ధి,బుద్ధి, అమ్మవార్ల 27 వారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లక్ష్మీ సహస్రనామ పారాయణం విష్ణు సహస్రనామ పారాయణం దీపాలతోలి పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం మొదటి శుక్రవారం శుక్రవారం పురస్కరించుకొని సిద్ధి బుద్ధి అమ్మవార్లకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఒడి బియ్యం పెట్టినారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్ని శాస్త్రోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి.శ్యామల జ్యోతి లక్ష్మిసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్రా సాధనతోనే స్వర్ణాంధ్ర: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ

**కదిలించే వార్త సెప్టెంబర్ 19**





స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛత అనేది పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఉదయం ఎన్జీవో కాలనీలోని మాల్వాడిగుండం కాలువను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి శుభ్రం చేసి, మొక్కలు నాటారు. స్వచ్ఛత ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుందని ఆరోగ్యం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అభివృద్ధి సాధిస్తేనే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల లక్ష్యమైన స్వర్ణాంధ్ర సాధ్యమని ఆయన చెప్పారు.నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి, సుందర నగరంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు అందించాలని ఆయన కోరారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలపడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని అందరి చేత కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టీటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఇంచార్జి జె.బి. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ అన్నా అనిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఎన్ సిసి కాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డ వైసిపి నేతలు.

**-బిటెక్ రవి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదు**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**



బిటెక్ రవి ప్రెస్ మీట్ పై లింగాల మండలం వైసిపి నాయకులు స్థానిక భాకరాపురం క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ బిటెక్ రవి రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత ఆరు నెలలుగా ఎల్ నినో ప్రభావం ఉంటుంది అని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు చేస్తున్న 10 టీఎంసీ ల కెపాసిటీ ఉన్న సీబీఆర్ పూర్తి స్థాయిలో నీటిని నింపే ప్రయత్నం చేయకపోవడం వలన ఇంకా మూడు టీఎంసీ ల నీటితో వెలవెలపోతున్నది అని దీనికి కారణం బిటెక్ రవి చేతకాని తనం వలనే అని విమర్శించారు, సాక్షాత్తు చంద్రబాబు నాయుడే లింగాల మండల రైతుల జీడీపీ వైజాగ్ జీడీపీ తో సమానం అని గొప్పలు చెప్తున్నారే కానీ కనీస బాధ్యత గా చెరువులకు నీళ్లు నింపే బాధ్యత తీసుకోవడం లేదని, బీటెక్ రవి కేవలం ఎంపీ అవినాష్ రెడ్డి ని జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించడం, వైసీపీ నాయకులపైన అక్రమ కేసులు పే ట్టించడం తప్ప ఇంతవరకు పులివెందులకు చేసింది శూన్యం అని, నియోజకవర్గ వ్యాప్తంగా అరటి అత్యధికంగా దిగుబడి సాధిస్తున్న రైతులకు ఉపయోగపడే బనానా ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజ్ ను ఇంతవరకు ఉయోగం లోకి తీసుకురాకపోవడానికి కారణం నీ చేతకాని తనమే అని ఎద్దేవా చేశారు, పులివెందుల మెడికల్ కాలేజ్ కి వచ్చిన 50 సీట్లను బీటెక్ రవి చేతకాని తనం వలనే ఈ ప్రభుత్వం రద్దు చేసింది అని, ఈ విషయం పై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి మాతో పాటు కలిసి చంద్రబాబు పై పోరాడాటానికి సిద్ధం అవ్వాలని తెలిపారు ,ప్రతి ఏడాది అరటి రైతులు అకాల వర్షాల వలన కోట్ల రూపాయలు నష్టపోతున్న రైతులకు పరిహారంగా కనీస భాద్యతగా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు విభాగం అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**లింగాల కదిలించే వార్త సెప్టెంబర్ 19**



ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకోవడం ఒక మంచి శుభ పరిణామం ఎంఈఓ విశ్వనాథ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ప్రధానోపా ధ్యాయుడిగా బి. రామకృష్ణయ్య లింగాల మండలం నుంచి ఎంపిక కావడం జరిగింది. అలాగే ఉత్తమ ఉపాధ్యా యులుగా ఓ .శకుంతలమ్మ వై .పద్మజా డి. నిర్మల ఎంపికయ్యారు. వీరందరూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన నేపథ్యంలో లింగాల మండల ఎంఈఓ 1 విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులు అందరూ మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకి వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే గత మే నెలలో పదవీ విరమణ పొందినటువంటి ఘంటసాల వెంకట రమణయ్య ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ , పెద్దకుడాల ఇన్చార్జి హెడ్మాస్టర్ వాసుదేవ రెడ్డి హాజరవడం జరిగింది.

# చంద్రబాబు ప్రభ వాహనంపై శ్రీ రంగనాథుడు దర్శనం

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**



పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీరంగనాథ స్వామి చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి ,భూదేవి సమేతశీ గా భక్తులకు దర్శనమిచ్చారు .ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై కొలువుతీరిన స్వామివారిని ఉభయ దారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కెవి రమణ ,సిబ్బంది పురుషోత్తం ,విజయ్, శ్రీ రంగ నాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 19**



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కోతి సమాధి అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగ ణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన శనివారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి గణనాథుని ఆశీస్సులు కలగాలి

**-చిన్నన్న రూమ్‌లో వినాయకుడిని దర్శించుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**



పులివెందులలోని చిన్నన్న రూమ్‌లో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు.?ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులకు, విద్యార్థి విభాగం నాయకులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అవిఘ్నాలు తొలగి విజ్ఞాన్లు కలగాలని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని గణనాథుని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ?ఈ పూజా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుపాకుల వెంకట రమణ (మల్లీ), వార్డు నాయకులు మహేంద్ర, యోహాను,సాయి భరత్ రెడ్డి,హనీఫ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక మండపాల ఏర్పాటు శుభ సూచకం





**-ప్రజల మధ్య ఐక్యత రాగాలు ఆనందదాయకం**

**-ఎంపీ అవినాష్ రెడ్డి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**

భక్తి శ్రద్ధలతో ప్రజలు సంఘటితంగా ఏర్పడి వినాయకుని మండపాల ఏర్పాటు మరియు సమైక్యంగా కార్యక్రమాల నిర్వహణ శుభసూచకమని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర నేతలతో కలిసి వివిధ వినాయక మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వాటిలో భాగంగానే 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి వినాయక మండపాన్ని ఆయన నిర్వాహకుల ఆహ్వానం మేరకు దర్శించి విశేష పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయకుని మండపాల ఏర్పాటు వాటి నిర్వహణ అన్నదాన కార్యక్రమాలు ఘనమైన వీడ్కోలు వంటి కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగడం మంచి పరిణామం ఇటువంటి కార్యక్రమాలతో భక్తి భావాలు మరియు ఐక్యత రాగాలను పెంపొందించడం ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వహణదారులను వారు అభినందించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కాల్ గంగాధర్ రెడ్డి, కిషోర్, రాయుడు మరియు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని లడ్డు కైవసం చేసుకున్న చెన్నారెడ్డి



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19**

వినాయక చవితిని పండుగను పురస్కరించుకొని గత ఐదు రోజులుగా వివేకానంద స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన గణనాథునికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం, గణేశుని వేలం పాటలో లడ్డూను సొంతం చేసుకున్న మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి శనివారం పులివెందుల పట్టణంలోని స్వామి వివేకానంద స్కూల్ దగ్గర లడ్డు వేలంపాట నిర్వహించగా వేలంపాటలో మండల వ్యవసాయ అధికారి ఈ చెన్నారెడ్డి పాల్గొని లడ్డు ధరను 102116 రూపాయలకు వేలం పాట పాడి వినాయకుడు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి మాట్లాడుతూ లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకున్నందుకు చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు. వినాయకుడు గణపతి దేవుడు ఆశీస్సులతో గణపతి దేవుడి ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి రైతులందరూ పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## వేముల మండల పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 19

వేముల మండల పరిధిలో 20వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని వేముల మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు వివరాలు తెలియజేస్తూ మబ్బుచింతలపల్లి, కొట్టాల, టీ తుమ్మలపల్లి గ్రామాలకు ఆదివారం ఉదయం 9-00 గంటల నుంచి మధ్యాహ్నం,2-00 గంటలు వరకు రోడ్డు సైడ్ ఉన్ విద్యుత్తు లైన్లో షిఫ్టింగ్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడనున్న నేపథ్యంలో రైతులు మరియు వినియోగదారులు గమనించి అంతరాయానికి మన్నించవలనని విజ్ఞప్తి చేశారు.

## గండి ఆలయంలో వేదాశీర్వచనం సేవలు

**-రూ.501 టికెట్‌తో ప్రత్యేక దర్శనం, వేద మంత్రాల మధ్య ఆశీర్వచనం**

గండి సెప్టెంబరు 19 (కదిలించే వార్త):



ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వేదాశీర్వచనం సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్/ఈవో, చైర్మన్ తెలిపారు. శనివారాలు, మంగళవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఈ సేవలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు.రూ.501 టికెట్‌తో భక్తులకు అంతరాలయంలో స్వామివారి ప్రత్యేక దర్శనం, అర్చనతో పాటు వేద పారాయణదారుల వేద మంత్రాల మధ్య ఆశీర్వచనం కల్పిస్తారు. అనంతరం భక్తులకు శాలువా, జాకెట్ ముక్క, లడ్డూ ప్రసాదం అందజేస్తారు. ఈ సేవలపై సూచనలు, అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లోగా ఆలయ అధికారులకు తెలియజేయాలని కోరారు.

**-టెంకాయల విక్రయ హక్కులకు ఈ నెల 29న వేలం**

ఆలయ ప్రాంగణంలో 2026 నవంబరు 1 నుంచి 2027 అక్టోబరు 30 వరకు ఏడాది కాలానికి టెంకాయలు విక్రయించుకునే హక్కుల కోసం ఈ-టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ నెల 29న మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం. థామస్

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 19 సెప్టెంబర్



గంగాధర నెల్లూరు నియోజకవర్గం, గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వి.ఎం. థామస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించి, పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థుల సమక్షంలో మొక్కలు నాటారు.

## వెదురు కుప్పంలిమండలంలోని పాఠశాలల మౌళిక సదుపాయాల పరిశీలనలో వెదురుకుప్పం ఎంపీడీవో

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 19 సెప్టెంబర్



వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపలం జడ్పీ హైస్కూల్ మరియు వెదురుకుప్పం జడ్పీ హైస్కూల్స్ ను ఎంపీడీవో పురుషోత్తం సందర్శించడం జరిగింది. సదరు పరిశీలనలో పాఠశాలలోని మౌళిక సదుపాయాలు మరియు మధ్యాహ్న భోజన పథకం మరియు స్వచ్ఛత అంశాలను పరిశీలించి ఆరోగ్యం, స్వచ్ఛత విషయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మరియు ఈ పాఠశాలల్లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్వచ్ఛత హై సేవ ప్రోగ్రాం నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు కోదండ రెడ్డి, మోహన్ కుమార్, వరలక్ష్మి మరియు స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు

## గరుడసేవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు

తిరుమల కదిలించే వార్త 19 సెప్టెంబర్



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడవాహన సేవను పురస్కరించుకుని టీటీడీ చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు శనివారం పరిశీలించారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా. ఎ. శరత్, సీవీ ఎ స్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ, ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు, ఇతర అధికారులతో కలిసి శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలను చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.గరుడవాహన సేవను దర్శించేందుకు తరలివచ్చిన భక్తులతో మాడవీధుల్లోని గ్యాలరీలు నిండిపోవడంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు, సిబ్బంది నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

## చేపల చెరువుల్లో చికెన్ వ్యర్థాలు

**-అనుమతులు లేని చెరువులను తొలగించాలని ఆదేశం**

**-ఆఫ్కాఫ్ చైర్మన్ యాటగిరి**



కడప సెప్టెంబర్ 19 కదిలించే వార్త

మైలవరం రిజర్వాయర్ సమీపంలో శాఖల అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు చేపల చెరువులను వెంటనే తొలగించాలని ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ (ఆప్కాఫ్) చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం మత్స్యశాఖ డీడీ నాగయ్య, ఎఫ్‌డీఓ బాలరాజుతో కలిసి ఆయన చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల్లో చేపలకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా సుమారు 20 ఏళ్లుగా రెండు చెరువులను నిర్వహిస్తున్నట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైంది.చికెన్ వ్యర్థాలతో పెంచుతున్న చేపల వినియోగం, చెరువుల నీటి వల్ల ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్లు రాంప్రసాద్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఫిషరీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న చెరువులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో మత్స్యకార సంఘాల నాయకులు మల్లె వెంకట సుబ్బయ్య, బోలా సుబ్బారాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్న వినాయకుని ఆరాధన విజయాలను చేకూరుస్తాయి

**-వినాయకుని మండపాలను దర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి**

**-లంబోదరుని లడ్డూని 2,20,000 దక్కించుకున్న వీరారెడ్డి**

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19





విఘ్న వినాయకుని ఆరాధన మరియు సేవలు వ్యక్తులకు విజయాలను చేకూరుస్తాయని వివిధ వినాయక మండపాల సందర్శనలో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందులలో గణేష్ మండపాల కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర నేతలతో కలిసి వివిధ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ముందుగా పులివెందులలోని జ్యోతి హాస్పిటల్ ఎదురుగా కొలువైన వినాయకుని దర్శనం, పెద్ద కొండప్ప కాలనీ, చౌడమ్మ దేవాలయం వీధి, మైత్రి లేఔట్ నందు వెలసిన వినాయకుడి మండపాలను దర్శించి విశేష పూజలు నిర్వహించారు. వీటిలో భాగంగానే పెద్ద కొండప్ప కాలనీ నందు ఏర్పాటు చేసినటువంటి వినాయక విగ్రహ సందర్శనకు ఎంపీ కొరకు నిర్వాహకులు కోలాటం కార్యక్రమాలతో ఘన స్వాగతం పలికారు. ఆరు రోజులు పాటు విశేష పూజలు, ప్రజలకు భోజనం మరియు అల్పాహారం విందులతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల ఎంపీ అవినాష్ రెడ్డి నిర్వాహకులను అభినందించారు వీటిలో భాగంగానే వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి లంబోదరిని లడ్డు వేలం పాటలో వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి రెండు లక్షల ఇరవై వేలకు దక్కించుకున్నారు. అనంతరం గణనాధుని డప్పు వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విగ్రహ దాత రవి కుటుంబ సభ్యులు, వీరారెడ్డి/లక్ష్మీదేవి, శివప్ప/జ్యోతి, రాజారెడ్డి/త్రివేణి, వేణుగోపాల్/ వెంకటరమణమ్మ, సుమన/సునీత, నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, లోకేష్ మరియు ఇతర కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అత్యంత మహిమాన్విత ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ ఆలయం

**-ఆధ్యాత్మిక శాస్త్రవేత్త కే. నందకిషోర్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 19





**-.శ్రీ రంగనాథ స్వామి వారికి పూజలు నిర్వహించిన ఆధ్యాత్మిక శాస్త్రవేత్త నందకిషోర్ రెడ్డి.**

రాష్ట్రంలోనే కాక దక్షిణ భారతదేశంలోనే అత్యంత మహిమాన్విత ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం అని ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త, అభ్యుదయ ఫౌండేషన్ సీఈవో కె నందకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని శనివారం ఆయన ప్రత్యేకంగా దర్శించారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులోని కావేరి నది తీరాన ఉన్నటువంటి శ్రీరంగం , శ్రీరంగపట్నం, శివసముద్రం ఆలయాలు గొప్ప క్షేత్రాలుగా మనకు తెలుసని ,అలాంటి మధ్య రంగాల తత్వంతో కూడినటువంటి గొప్ప ఆలయం పులివెందుల శ్రీరంగనాథ స్వామి ఆలయం అన్నారు. దూరాలు పోలేని వారు భారాలు మోయలేని వారు పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శిస్తే తమిళనాడులోని ప్రముఖ శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయాలను దర్శించిన పుణ్యం వస్తుందన్నారు. ఒక విధంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయం కూడా మధ్యరంగంగా భారతదేశంలో ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రతి భక్తుడు శయన స్థితిలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయాలకు క్రమం తప్పకుండా వెళితే వారి కోరికలు నెరవేరుతాయనీ వారికి అన్ని విధాల మంచి జరుగుతుందని అన్నారు. అటువంటి కోవకు చెందిన దే పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి ఆలయం అన్నారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం శ్రీ రంగనాథ స్వామి వారు, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు ఆరువారాలపాటు తులసి మాలలు సమర్పిస్తే ఆర్థికంగా ,మానసికంగా ఎంతో లబ్ధి చేకూరు తుందని వివరించారు. అంతేకాక ఈ ఆలయ సందర్శన వల్ల అనేక ఆర్థిక, కుటుంబ, శాంతి, ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయి అన్నారు. ఇక ఆలయంలో నిత్యం పూజాకాంకర్యాలు చేసినప్పుడే ఆలయానికి శక్తి వస్తుందన్నారు. క్రమం తప్పకుండా విష్ణు పారాయణం ,లలితా సహస్ర పారాయణం, హోమాలు, జపతపాలు భజనలు ఇలాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. తాను చూసిన ఆలయాల్లో అత్యంత గొప్ప ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం అన్నారు .ఈ స్వామివారిని గతంలో రామానుజుల వారు వారి శిష్యులు భట్టాచార్యుల వారు , ప్రముఖవాగ్గేకారుడు అన్నమయ్య ,చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు దర్శించారన్నారు.అలాగే శ్రీకృష్ణదేవరాయల వారు ఈ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇలాంటి ఈ గొప్ప ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇకపోతే ఈ ఆలయ దర్శనకు రావడానికి ముఖ్య కారణం పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు .ఆయన ఆహ్వానం మేరకు ఈ ఆలయాన్ని సందర్శించడం వల్ల ఎన్నో గొప్ప విషయాలు తాను తెలుసుకున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఆలయం పట్ల దృష్టి సారించి టీటీడీ ఆలయ పరిధిలోకి దీన్ని తీసుకొచ్చి ఇక్కడ నిరంతరం హోమాలు ,జప తపాలు, పూజలు ఇతర కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ ప్రాంతానికి చెందినటువంటి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కూడా ఈ విషయాన్ని విన్నవిస్తానని ఆయన పేర్కొన్నారు .ప్రతి ఒక్కరు ఈ ఆలయాన్ని సందర్శించి తమ అన్ని విధాల సక్రమంగా ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.

అంతకుమునుపు పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారికి ఆధ్యాత్మిక శాస్త్రవేత్త నందకిషోర్ రెడ్డి తో పాటు ,సుమన్ టీవీ భక్తి ఛానల్ సీఈఓ గీతాంజలి ,భక్తి ఛానల్ డైరెక్టర్ కార్తీక్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఇక్కడ చేయవలసిన పలు కార్యక్రమాలను, పూజా విధి విధానాలను వివరించారు. అనంతరం వారు తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి వారి ,తూర్పు వీరాంజనేయ స్వామి వారి చరిత్ర ,వివిధ కథనాలను ప్రముఖ రచయిత సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్ ద్వారా వారు తెలుసుకున్నారు. ఈ ఆలయాల గొప్పతనాన్ని ఈ ఆలయ ఏర్పాటుకు వెనక ఉన్న కథనాలను పురాణ కథలను వారికి రంగనాయకులు వివరించారు .ఈ కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కెవి రమణ, ఆలయ పూజారులు శశిధర్ శర్మ, నరసింహ శర్మ, కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ,శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఆరవేటి నారాయణరెడ్డి, మానవత సంస్థ ప్రతినిధులు రిటైర్డ్ కొండారెడ్డి , గుప్తా మెడికల్స్ అధినేత శ్రీ రంగనాథ ట్రస్ట్ ఉపాధ్యక్షులు దినేష్ గుప్తా, ప్రతినిధులు మల్లికార్జున,టిడిపి నాయకుడు జ్ఞానేశ్వర్ నాయుడు ,పలువురు హిందూ జేఏసీ నాయకులు హిందూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో అన్నదానం

కడప సెప్టెంబర్ 19 కదిలించే వార్త



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మాసాపేట 6వ వీధిలోని రాములవారి ఆలయం వద్ద ఏ.ఆర్.వి. యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.దఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ప్రజా కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు అంజన్ కుమార్, ఫజరుల్లా, సౌధాకర్, సాదిక్, డివిజన్ ఇన్‌చార్జులు, ఏ.ఆర్.వి. యూత్ సభ్యులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గౌస్ పీర్‌ను సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

# రోబోటిక్ సర్జరీతో చాతిలోని గడ్డ విజయవంతంగా తొలగింపు

**-సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాహుల్ రెడ్డి లేవక**

కడప సెప్టెంబర్ 19 కదిలించే వార్త



కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మయస్తీనియా గ్రావిస్ అనే వ్యాధితో పాటు చాతిలో థైమస్ గ్లాండ్కు సంబంధించిన గడ్డ కారణంగా కండరాల బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతున్నారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ, శస్త్రచికిత్సలో అధిక రిస్క్ ఉండటంతో ఆపరేషన్ చేపట్టలేకపోయారు. అనంతరం హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలో సర్జికల్ ఆంకాలజిస్ట్, కడప జిల్లాకు చెందిన డా. రాహుల్ రెడ్డి లేవక ఆ వ్యక్తికి రోబోటిక్ థైమెక్టమీ నిర్వహించి, థైమస్ గ్లాండ్‌తో పాటు గడ్డను పూర్తిగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం ఆ వ్యక్తి వేగంగా కోలుకుని ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు. రోబోటిక్ సర్జరీలో చిన్న కోతల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స చేయడం సాధ్యమవుతుందని, దీనివల్ల నొప్పి తక్కువగా ఉండటం, రక్తస్రావం తగ్గడం, త్వరగా కోలుకునే అవకాశం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కడప జిల్లా నుంచి అనేక మంది క్యాన్సర్ బాధితులు తమ వద్దకు చికిత్స కోసం వస్తుంటారని, విజయవంతంగా శస్త్రచికిత్సలు చేయించుకుని మంచి ఫలితాలతో కోలుకున్నారని తెలిపారు.

# లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణ చేపట్టాలి

కడప సెప్టెంబర్ 19 కదిలించే వార్త

అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దిగువ హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కులశేఖర్ రెడ్డిపై మహిళ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన నేపథ్యంలో అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని పీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోడటివటికంటి నాగరాజు డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1న ఘటన జరిగినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ 18 రోజులు గడిచినా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డీఈఓ సుబ్రహ్మణ్యం వ్యవహారశైలిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టాలని నాగరాజు డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు పీఎస్ఎఫ్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో పీఎస్ఎఫ్ నాయకులు




వెంకటేష్, సుబ్రహ్మణ్యం, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# కమలాపురం సి హెచ్ సి స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 19**

కమలాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలు మరియు పొదలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ టి.వి. సుబ్బారెడ్డి ఆసుపత్రి హెచ్ డి ఎస్ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీషా అమంచి డాక్టర్ తాజుద్దీన్ , ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు సహకారం అందించారు. మరియు ఆసుపత్రి పరిసరాలను




పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా మరియు ఆరోగ్యకరమైన వాతావరణంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అలాగే పరిశు



భ్రమైన ఆసుపత్రి ఆరోగ్యకరమైన సమాజం అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా గ్రామీణ వారసత్వంపై సమగ్ర మోనోగ్రాఫ్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 19 సెప్టెంబర్**

తిరుపతి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని చారిత్రక, సాంస్కృతిక, పురావస్తు మరియు పర్యాటక ప్రాధాన్యత కలిగిన వారసత్వ సంపదను సమగ్రంగా నమోదు చేస్తూ రూపొందించిన తిరుపతి జిల్లా గ్రామీణ వారసత్వం" మోనోగ్రాఫ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న 52 ముఖ్యమైన వారసత్వ, పర్యాటక మరియు పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలు, ప్రదేశాలు, నిర్మాణాలను ఈ మోనోగ్రాఫ్‌లో సమగ్రంగా నమోదు చేశారన్నారు. ఆయా ప్రాంతాల చారిత్రక నేపథ్యం, ప్రాధాన్యత, ప్రత్యేకతలతో పాటు అక్కడి వారసత్వ సంపదకు సంబంధించిన వివరాలను ఇందులో పొందుపరిచారని తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన కట్టడాలు, పురావస్తు ప్రదేశాలు, పర్యాటక ఆకర్షణలు, సంప్రదాయ నిర్మాణాలతో పాటు ఆయా ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న వారసత్వ సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక అంశాలు, స్థానిక జీవన విధానం తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఈ మోనోగ్రాఫ్‌లో పత్రబద్ధీకరించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని చారిత్రక, సాంస్కృతిక మరియు పురావస్తు సంపదను గుర్తించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని సమగ్రంగా సేకరించి, డాక్యుమెంట్ చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలోని గ్రామీణ వారసత్వ సంపదను పరిరక్షించడంతో పాటు, దాని ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంలో ఇటువంటి ప్రచురణలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మోనోగ్రాఫ్ రూపకల్పనలో కృషి చేసిన జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి సంబంధిత సమాచారాన్ని సేకరించడం, సమన్వయం చేయడం, పరిశీలించడం మరియు పత్రబద్ధీకరించడంలో అధికారులు, సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఈ మోనోగ్రాఫ్ అధికారులు, చరిత్రకారులు, పరిశోధకులు, విద్యార్థులు, పర్యాటకులు మరియు ప్రజలకు విలువైన సమాచార వనరుగా ఉపయోగపడనుందన్నారు. జిల్లాలోని గ్రామీణ వారసత్వ సంపదను పరిరక్షించడం, ప్రచారం చేయడం మరియు భవిష్యత్ తరాలకు అందించడంలో ఈ ప్రచురణ దోహదపడనుందని



తెలిపారు. తిరుపతి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల చారిత్రక, సాంస్కృతిక, పురావస్తు మరియు పర్యాటక వైభవాన్ని వెలికితీసి, వాటిని సమగ్రంగా పత్రబద్ధీకరించడంలో ఈ మోనోగ్రాఫ్ ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# గరుడ వాహన సేవలో పారవశ్యంతో తన్మయమైన భక్తకోటి











**తిరుమల కదిలించే వార్త 19 సెప్టెంబర్**

14 రాష్ట్రాల నుంచి కళాబృందాలు -- 32 బృందాల్లో 916 మంది కళాకారుల సాంస్కృతిక సందడి ప్రత్యేక ఆకర్షణగా సింగపూర్ కళాబృందం తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన శనివారం నిర్వహించిన అత్యంత వైభవోపేతమైన గరుడ వాహన సేవ భక్తి, కళా వైభవాల సమ్మేళనంగా అలరించింది. గరుడ వాహన సేవను పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు సింగపూర్ నుంచి విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన విభిన్న సాంస్కృతిక కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**-శాస్త్రీయ, జానపద కళారూపాలతో తిరుమాడ వీధుల్లో సందడి**

గరుడ వాహన సేవకు ముందు తిరుమాడ వీధుల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మణిపురి, మోహినీయట్టం, భరతనాట్యం, కథాకళి, కూచిపూడి, కథక్, రాసలీల వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు గోండల్, హోలీ, ఘంటా, కరకట్టం, కుడకోతు, బరేది, జిహిజిహియా, డోగ్రీ, కోలాటం, థింసా, కీలుగుర్రాలు, డ్రమ్ములు--లెజుమ్ తదితర జానపద, గిరిజన కళారూపాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, కేరళ, ఒడిశా, కర్ణాటక, మణిపూర్, బీహార్, పుదుచ్చేరి, మహారాష్ట్ర, జమ్మూకశ్మీర్ తదితర రాష్ట్రాలతో పాటు సింగపూర్ నుంచి కళాబృందాలు పాల్గొన్నాయి. ప్రత్యేక ఆకర్షణగా సింగపూర్ కళాబృందం సింగపూర్ నుంచి పాల్గొన్న కళాకారులు ప్రదర్శించిన సీతారామ కళ్యాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశీ కళాకారులు భారతీయ ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే కళారూపాలను ప్రదర్శించడంతో భక్తులు విశేషంగా ఆనందించారు. 32 కళాబృందాలు.. 916 మంది కళాకారులు గరుడ వాహన సేవ సందర్భంగా మొత్తం 32 కళాబృందాలకు చెందిన 916 మంది కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో భక్తులను అలరించారు. రిలో హెచ్‌డీపీపీ ఆధ్వర్యంలో 11 బృందాలకు చెందిన 402 మంది, ఏఎన్‌పీ ఆధ్వర్యంలో 7 బృందాలకు చెందిన 193 మంది, డీఎస్‌పీ ఆధ్వర్యంలో 6 బృందాలకు చెందిన 167 మంది, ఎస్‌వీసీఎండీ ఆధ్వర్యంలో 7 బృందాలకు చెందిన 154 మంది కళాకారులు పాల్గొన్నారు. అదనంగా మరో కూచిపూడి కళాబృందం కూడా ప్రదర్శన ఇచ్చింది.

**-భక్తి.. కళ.. సంస్కృతి.. వైవిధ్యాల సంగమం**

శాస్త్రీయ, జానపద, గిరిజన కళారూపాల సమ్మేళనంతో తిరుమాడ వీధులు భక్తి, కళా వైభవం, భారతీయ సాంస్కృతిక వైవిధ్యాల సంగమంగా మారాయి. కళాకారుల అద్భుత ప్రదర్శనలను భక్తులు ఆసక్తిగా తిలకిస్తూ హర్షధ్వానాలు చేశారు. శ్రీవారి గరుడ వాహన సేవకు దేశంలోని వివిధ ప్రాంతాల కళారూపాలు మరింత శోభను చేకూర్చగా, కళాకారుల ప్రదర్శనలతో తిరుమలలో ఆధ్యాత్మికతతో పాటు భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలో ఏకత్వం సాక్షాత్కరించింది. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# మండల వ్యవసాయ అధికారి ఎస్.నరసింహ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ





**-సూపర్ ఎల్ నినో ఎఫెక్ట్ తో అండగా నిలిచిన ప్రభుత్వం**

**జగ్గంపేట,సెప్టెంబర్ 19 (కదిలించే వార్త) :**

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ నరసింహ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో కరువు పరిస్థితులను ముందే అంచనా వేసి ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే మినుములు, పెసలు తదితర విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని స్పష్టం చేశారు. కష్టకాలంలో రైతును అన్ని విధాలుగా ఆదుకోవడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూపర్ ఎల్ నినో కారణంగా రైతులు ఇబ్బందులు పడకూడదని సాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. కాలువల ద్వారా చివరి భూములకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రకృతి సహకరిం చకపోయినా ప్రభుత్వ అండతో రైతు నష్టపోకుండా కాపాడుకుంటామని, ప్రతి రైతుకు భరోసాగా నిలుస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బస్వా చిన్న బాబు, పంతం సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి, పంతం తమ్మి రాజు బాబు, కూశీద్రపు సూరిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**-వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ టీ. నరసింహులు**



**వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):**

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని వేంపల్లె సీఐ టీ. నరసింహులు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని సీఐ తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సీఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కిరణ్, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య గణపతి నిమజ్జనం..





**కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 19:**

ధర్మవరం పట్టణంలో శనివారం నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులు గణేశ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు తరలివస్తున్న నేపథ్యంలో నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, అధికారుల సమన్వయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాలుగా గణపతి నిమజ్జన కార్యక్రమానికి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో, ఈసారి కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటు చేసిన రెండు భారీ క్రేన్ల పనితీరును హరీష్ బాబు పరిశీలించి, విగ్రహాల నిమజ్జనం సురక్షితంగా, సజావుగా జరిగేలా సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసుకునేలా అధికారులు, ఉత్సవ కమిటీ నాయకులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న భక్తులు, ప్రజలు, పోలీసు, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బందికి హరీష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# గేట్ -2027పై విద్యార్థులకు అవగాహన





**వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):**

ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో హెచ్ ఇ సి సెల్ ఆధ్వర్యంలో ఏ సీ ఈ గేట్ అకాడమీ , హైదరాబాద్ సహకారంతో గేట్-2027 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు సెషన్లలో జరిగిన కార్యక్రమానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరుకాగా, మాక్ టెస్ట్‌లో 200 మందికి పైగా పాల్గొన్నారు.గేట్ కు క్రమబద్ధంగా సిద్ధం కావాలని క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ సూచించారు. గత ఏడాది ట్రిబుల్ ఐటీ విద్యార్థులు 160కు పైగా గేట్ ర్యాంకులు సాధించారని డీన్ రమేష్ కైలాష్ తెలిపారు. ఏ సి ఈ గేట్ అకాడమీ నిపుణులు మణి మోహన్ త్రినాథ్ పరీక్షా విధానం, సన్నద్ధత, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. బి. కొండారెడ్డి, కోటేశ్వరి, డా. సి. రత్నకుమారి, డా. ఎం. భాస్కరయ్య, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య శాస్త్ర విభాగంలో అతిథి అధ్యాపకుల పోస్టులు

**వేంపల్లె సెప్టెంబరు 19 (కదిలించే వార్త):**



వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగంలో రెండు అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉష శ్రీ తెలిపారు.వాణిజ్య శాస్త్రంలో ఎం.కామ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏపీసెట్/నెట్/పీహెచ్‌డీ ఉత్తీర్ణులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను ఈ నెల 22వ తేదీలోగా కళాశాలలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23న ఉదయం 10.30 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# వేట్లపాలెంలో వైసీపీలో చేరిన జనసేనకు చెందిన 10 కుటుంబాలు

**-నిడదవోలు సురేష్ చౌదరి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు**

**-పార్టీలోకి ఆహ్వానించిన పెద్దాపురం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు**

**పెద్దాపురం,సెప్టెంబర్ 19 (కదిలించే వార్త) :**



పెద్దాపురం నియోజకవర్గంలోని పెద్ద గ్రామమైన వేట్లపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.జనసేన పార్టీకి చెందిన 10 కుటుంబాలు దవులూరి దొరబాబు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వేట్లపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిడదవోలు సురేష్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడదవోలు రాంబాబు,వేగుళ్ల వెంకటరమణ,మాకిరెడ్డి రాంబాబు,చిట్టూరి శ్రీను,థామస్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు-సీఐ బి తిరుపతిరావు

-నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సీఐ బి తిరుపతిరావు,ఎస్సై జి సతీష్ కుమార్

-ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**కిర్లంపూడి,సెప్టెంబర్ 19 (కదిలించే వార్త) :**

వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా జగ్గంపేట సీఐ బి తిరుపతిరావు శనివారం కిర్లంపూడి మండలంలోని పాలెం,భూపాలపట్నం గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు.ఎస్సై జి సతీష్‌కుమార్‌తో కలిసి నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిమజ్జనానికి వచ్చే భక్తులు,యువతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.నీటి ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని,నిమజ్జనం సందర్భంగా పోలీసులు చేసే సూచనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ కోరారు.గణేష్ విగ్రహాల నిమజ్జనాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ బి తిరుపతిరావు కోరారు.నిమజ్జన ప్రదేశాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు.కిర్లంపూడి ఎస్సై జి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవాలకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరంరెడ్డి కాశిబాబు,నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.అర్ అంబేద్కర్ పై విమర్శలు గుప్పించిన అమర్ ప్రసాద్ పై చర్యలకు జగ్గంపేట బి.ఎస్పి డిమాండ్



**జగ్గంపేట సెప్టెంబర్ 19 (కదిలించే వార్త)**

భారత దేశ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి అర్ అంబేద్కర్ ను విమర్శించే హక్కు అమర్ ప్రసాద్ కు ఉందా అని బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు విమర్శించారు.జగ్గంపేటలోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమర ప్రసాద్ వంటి వ్యక్తులను దేశంలోనే ఉంచకూడదని ఆయన అన్నారు.అటువంటి వ్యక్తి వల్ల రాష్ట్రానికే కాదు దేశానికి అలాగే దేశంలోని నివసిస్తున్న ప్రజానీకానికి నష్టం వాటిల్లుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.అమర ప్రసాద్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన మాట్లాడే ప్రతి విషయాన్ని ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో తెలిపారు.అలాగే కుండా జాన్ వెస్లీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని, స్వార్థ ప్రయోజనాల కోసం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని మాట్లాడారు.ఈ సందర్భంగా సంబంధిత జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సాధే నరేంద్ర. జయ బాబు,కలవల అబ్బులు,సురేష్,విజయ్, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు భరోసాగా సంగం డెయిరీ

-పశువుల భీమాతో అండగా నిలిచిన వైనం





**కిర్లంపూడి, సెప్టెంబర్ 19 (కదిలించే వార్త) :**

కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో సంగం డెయిరీ తరపున సోమవరం పాల సేకరణ కేంద్రం పరిధిలో పశువుల భీమా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్రం అధ్యక్షుడు పాఠంశెట్టి తమ్మారావు, పాల సేకరణ కేంద్రం నిర్వహణాధికారి వీరేష్, పశువైద్యాధికారి సాయి శ్రీనివాస్, పర్యవేక్షకులు అనిల్, రఘు పాల్గొన్నారు. వారితో పాటు సంగం డెయిరీ సిబ్బంది, అధిక సంఖ్యలో పాడి రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాడి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పశువులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆర్థికంగా అండగా నిలిచేందుకు సంగం డెయిరీ ముందుకు రావడం ఎంతో భరోసానిచ్చిందని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం సంగం డెయిరీ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు పాడి పరిశ్రమకు జీవనాడిలా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.పాడి రైతుల అభ్యున్నతికి సంగం డెయిరీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరీ ప్రతినిధులు, ఉద్యోగులు, పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

# స్వచ్ఛ్ ఆంధ్ర ద్వారా అనంత ఆరోగ్యం సాధిద్దాం



**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

డిఎం హెచ్వో.... స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దుదామనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా కార్యాలయ ఆవరణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తూ స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి ప్రసన్న భారతి, డాక్టర్ సునీత, పరిపాలనాధికారి మనోజ్, మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ గణాంక అధికారి రఫీ, డి హెచ్ వో లు వేణు గోపాల్, విజయ్ కుమార్, సూపర్డెంట్ మాధవి లత, శ్రీనివాసులు, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై షార్ట్ ఫిలిం పోటీలు

**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

గర్భవతిగా ఉన్నప్పుడు కడుపులో ఉన్న బిడ్డ ఆడ మగ అని తెలియ చెప్పే విధానాన్ని నిషేధిస్తూ తీసుకొచ్చిన లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై అవగాహన పెంచేందుకు షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులని ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా షార్ట్ ఫిలింలు జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయానికి అందాలని తెలిపారు. న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిగా గుర్తించిన మొదటి బహుమతికి 30 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20000 రూపాయలు మూడో బహుమతిగా పదివేల రూపాయలు నగదు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అందించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇతర వివరాలకు ఆయా ప్రిన్సిపాల్ లను సంప్రదించాలని కోరారు.

# జగ్గంపేటలో పలు వినాయక మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమం





-పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్

**జగ్గంపేట సెప్టెంబర్ 19 (కదిలించే వార్త):**

జగ్గంపేటలోని వివిధ వినాయక మండపాల వద్ద శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో వివేకానంద విద్యా సంస్థల అధినేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. ఒమ్మి రఘురామ్ పాల్గొన్నారు.జగ్గంపేటలోని గోకవరం రోడ్డు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద,రత్నంపేటలో యువత సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద,అలాగే తోటవారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో డా. ఒమ్మి రఘురామ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులను డా. ఒమ్మి రఘురామ్ అభినందించారు.వినాయక చవితి సందర్భంగా భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మానవతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.అన్నదానం మహాదానం"అని పేర్కొంటూ, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని తెలిపారు.పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో మానవత్వం, సోదరభావం, ఐక్యత మరింత బలపడతాయని డా. ఒమ్మి రఘురామ్ అన్నారు.వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న గోకవరం రోడ్డు ఆటో యూనియన్ సభ్యులు, రత్నంపేట యువత సభ్యులు, తోటవారి వీధి నిర్వాహకులు అభినందనీయులని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మండపాల నిర్వాహకులు, యువత సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.రఘురామ్ వెంట నాయకులు నీలపల్లి అప్పారావు,మల్లువలస శ్రీవారి,రెడ్డి భాను ప్రతాప్, దత్తి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జగ్గంపేటలో రైతుల అవగాహన సదస్సు

-ఎల్ నినో ప్రభావంపై జిల్లా వ్యవసాయాధికారి కీలక ప్రకటన

**జగ్గంపేట సెప్టెంబర్ 19 (కదిలించే వార్త):**





జగ్గంపేట,వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ కార్యాలయం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో,మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖాధికారి తారక రామారావుహాజరయ్యారు.కాకినాడ జిల్లా జగ్గంపేట వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతుల కోసం ప్రత్యేకంగా ఒక అవగాహన సదస్సును నిర్వహించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు తగు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఏడీ తారక రామారావు మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది జిల్లాలో కేవలం 40 శాతం మాత్రమే వర్షపాతం నమోదైందని తెలిపారు.దీనివల్ల ఆశించిన స్థాయిలో పంటల సాగు జరగలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 94,525 హెక్టార్లకు గాను కేవలం 83,144 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు చేశారని, సుమారు 12,000 ఎకరాల్లో సాగు నిలిచిపోయిందని ఆయన స్పష్టం చేశారు. అయితే, నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ పంటలు లేదా తక్కువ నీటితో పండే పైరు సాగు చేసుకుంటే రైతులకు కొంతైనా ఆదాయం సమకూరుతుందని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో మిగిలిపోయిన ఆ 12,000 ఎకరాల్లో సుమారు 3,000 ఎకరాల వరకు మళ్లీ పంటలు వేసేందుకు తగిన అవకాశం ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. నరసింహ,స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై 'కణేకల్లు'లో వైసీపీ సన్నాహక సమావేశం

-రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఐడీ కార్డులు పంపిణీ

-ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

-స్థానిక ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై పోరాడేందుకు దిశానిర్దేశం

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**





రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్లులో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై రైతాంగానికి అండగా పోరాటాలు చేసేలా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి అనంత కామెంట్స్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి. ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.80 లక్షల కోట్లనే నేరుగా ప్రజలకే అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. గతంలో మనం చేసిన మంచిని చెప్పుకోకపోవడం వల్లే ఓటమిపాలయ్యాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దు. గతంలో బొమ్మనహాళ్ మండలంలో మనకు మెజార్టీ ఉన్నా టీడీపీ వాళ్లు ఎలా వ్యవహరించారో అందరికీ తెలుసు. వైసీపీ హయాంలో 65 లక్షల మందికి పింఛన్ అందేది. రెండేళ్లలో మూడున్నర లక్షల మందికి కోత పెట్టారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు కొత్త పింఛన్లు అంటున్నారు. గతంలో నేను ఎంపీగా పోటీ చేస్తే కార్యకర్తలంతా అండగా ఉండి.. సమిష్టిగా పని చేసి గెలిపించారు. ఇకపై జరిగే ఏ ఎన్నిక అయినా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలి. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మన జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలిచాం. త్వరలో జరిగే ఎన్నికల్లోనూ వైసీపీ సత్తా ఏంటో చూపుదాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం. ఈ రోజు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. రానున్న మన ప్రభుత్వంలో కార్యకర్తలకి పెద్దపీట వేస్తాం.కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేయండి. ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ హయాంలో జరిగిన మంచిని గుర్తు చేయండి. అధికార పార్టీ నేతలకు ప్రజా సంక్షేమం పట్టలేదు. మట్టి, ఇసుకను దోచుకుంటున్నారు. గ్రామగ్రామాన మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. తుంగభద్ర డ్యాంలో 83 టీఎంసీలు ఉన్నా మనకు నీళ్లు రావడం లేదు. శ్రీశైలంలోనూ అదే పరిస్థితి. 109 టీఎంసీలు ఉన్నా నీటిని తీసుకురాలేకపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా 52 టీఎంసీలు తెచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. వచ్చిన నీళ్లన్నీ ఎక్కడికెళ్లాయి? ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు అధికార కూటమికి చెందిన వాళ్లే. రైతుల కష్టాలు తెలిసిన వాళ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నా ఈ రోజు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. అసలు రైతుల గురించి ఆలోచించే తీరికే ప్రజాప్రతినిధులకు లేదు. ఈ రోజు ఏ నియోజకవర్గంకు వెళ్లినా పంటలు ఎండిపోయిన పరిస్థితి మనం చూస్తున్నాం.కూటమి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పే టైం వచ్చిందిమనం అధికారం కోల్పోయినా రైతుల కోసం, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నాం. రానున్న స్థానిక ఎన్నికల్లో మీ అభ్యర్థులను మీరే సెలెక్ట్ చేసుకుని, వాళ్ళని మీరే ఎలెక్ట్ చేసుకోండి.. సెలెక్ట్-- ఎలెక్ట్ అంతా మీరే చేసుకోండి. రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రతి ఒక్కరినీ గెలిపించుకోవాలి. ఇప్పుడున్న కార్యకర్తలే రేపటి నాయకులు. అందరూ కలిసి ఒకరికొకరు అండగా నిలిస్తూ కూటమి అరాచకాలు ఎదుర్కొందాం. ల్లా పరిషత్ మొదలు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీలు అన్నింటిలో మన పార్టీ జెండా ఎగరవేస్తాం కరువుపై ప్రభుత్వాన్ని నిలదిద్దాం.. ప్రభుత్వం మెడలు వంచి రైతులను న్యాయం జరిగేలా చూద్దాం. మెట్టు గోవిందరెడ్డి కామెంట్స్ : స్థానిక౼ంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్కరూ పని చేయండి. మీ పంచాయితీల్లో మీరే అభ్యర్థిని నియమించుకుని, మీరే వారి గెలిపించాలి. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం. మీ కష్టానికి ఫలితం తప్పక ఉంటుంది. కూటమి కుట్రలకు ఏ ఒక్కరూ భయపడకుండా ఎన్నికల్లో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ప్రజలకు వెన్నుపోటు పొడిచిన మోసగాడు చంద్రబాబు. కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వలేదు, ఇన్ పుట్ సబ్సిడీ లేదు, రైతులను గురించి ఆలోచనే లేదు. మనమంతా ఐక్యమత్యంగాఉంటే ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. పార్టీ ఎవరిని పోటీలో నిలిపితే వాళ్ళ గెలువు కోసం అందరూ పనిచేద్దాం.

# చిన్నారి అశ్వర్థ గుణదత్తకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-అరుదైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లాకు చెందిన చిన్నారి

-ఒక నెల వేతనానికి సంబంధించిన చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

అరుదైన వ్యాధితో బాధపడుతున్న మూడేళ్ల అశ్వర్థ గుణదత్తకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన నెల రోజుల వేతనాన్ని సాయంగా అందజేశారు. కర్నూలు జిల్లాకు చెందిన హరీష్ కుమార్, నవ్యశ్రీ దంపతులకు ఇద్దరు సంతానం కాగా పెద్దకుమారుడు అశ్వర్థ గుణదత్త(3)కు జన్యుపరఅరుదైన వ్యాధి సోకింది. ఈ వ్యాధి కారణంగా కండరాలు బలహీనమై నిల్చోలేని, కూర్చోలేని పరిస్థితి. ఖరీదైన ఇంజెక్షన్ వేయించాలని, లేకపోతే చిన్నారికి ఇవ్వకపోతే ప్రాణానికే ప్రమాదం అని వైద్యులు తెలిపారు. సామాజిక మాధ్యమం ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలోనే స్పందించారు. చిన్నారి వైద్య ఖర్చులకు నెల జీతం అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శనివారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆ చిన్నారి తాతయ్య పుల్లయ్యకు తన నెల రోజుల వేతనానికి సంబంధించిన చెక్కును అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. భవిష్యత్ ఆ చిన్నారికి మరింత సాయం అందేలా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.



# మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్ల భద్రతను పరిశీలించిన డిఎస్పి

- రాప్తాడుకు వచ్చిన మంత్రి నారా లోకేష్ టీం
- పరిటాల శ్రీరామ్ తో కలిసి ఏర్పాట్ల పరిశీలన

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**





ఐటి విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం డిఎస్పి చంద్రశేఖర్ రాప్తాడులో లోకేష్ పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలిసి ఆయన లోకేష్ ర్యాలీ నిర్వహించబోయే ప్రాంతాలు, విగ్రహావిష్కరణ, పార్టీ కార్యకర్తల సమావేశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక పోలీసులకు భద్రతకు సంబంధించిన పలు సూచనలను డిఎస్పి చేశారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ టీం కూడా రాప్తాడులో పర్యటించారు. ఈనెల 22న లోకేష్ పాల్గొనబోయే కార్యక్రమాలు అన్నింటి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ పర్యటిస్తారు.. ఏ సమయానికి వస్తారు.. వంటి అంశాల గురించి శ్రీరామ్ తో పాటు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పార్టీ శ్రేణులకు కొన్ని సూచనలు కూడా లోకేష్ టీం చేసింది. రాప్తాడు పర్యటనకు సంబంధించి దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా పార్టీ శ్రేణులు తరలిరానున్నారని ఆయన చెప్పారు.

# ఐఎంఎం బాషా ఇంటికి టీడీపీ ముఖ్య నేతలు





-గత కొన్నిరోజులుగా అసంతృప్తిగా ఉన్న బాషా

-బాషా ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

-బాషా వ్యక్తిగత కేసులు, సమస్యలు పరిష్కరిస్తామని హామీ

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

గత కొన్ని రోజులుగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న టీడీపీ మైనార్టీ నాయుడు ఐఎంఎం బాషా ఇంటికీ పార్టీ ముఖ్యనాయకులు వెళ్లారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మైనార్టీ టిడిపి నాయకులు శనివారం బాషా ఇంటికి వెళ్లి మాట్లాడారు. బాషా నాయకులతో తన సమస్యల గురించి చెప్పుకున్నారు. పార్టీ కోసం చాలా ఏళ్ల నుంచి కష్టపడుతున్నానని.. ఆర్థికంగా కొంత ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. తనకు 3వ్యక్తిగత కేసులు ఉన్నాయని వాటికి తనకు ఎలాంటి సంబంధం లేదని భాషా తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందిస్తూ చట్టపరంగా సాధ్యమైన పరిష్కార మార్గాలు చూపిస్తామని అన్నారు. అలాగే ముస్లిం మైనార్టీలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని.. గత ఎన్నికల ముందు చెప్పామన్నారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు బాషాకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆర్థికపరమైన అంశాలన్నింటికీ సాయం చేస్తామన్నారు. అలాగే ఇళ్ల పట్టాల అంశంపై ఇప్పటికే పరిశీలన జరుగుతోందని.. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే మైనార్టీలకు కచ్చితంగా పట్టాలు ఇస్తామన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంతో బాషా సంతృప్తి వ్యక్తం చేశారు. తనకు పార్టీపై కానీ, నాయకులపై ఎలాంటి చెడు అభిప్రాయం లేదన్నారు. తాను పార్టీకి విధేయుడిగానే ఉంటానని బాషా తెలిపారు. ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు మా ఇంటికి వచ్చి నాతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై మారుమూలన ఉన్న ఇంటి వరకు చెత్త బండి వస్తుంది







-ప్రజలు సహకరిస్తేనే.. స్వచ్ఛ అనంత సాధ్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఈ-ఆటోలు ప్రారంభం

-వైసీపీ రాష్ట్రాన్ని చెత్తమయం చేసిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-ప్రతి డివిజన్ కు ఒక ఈ-వాహనం ఉంటుందన్న ఎమ్మెల్యే

-దేశంలో ఏది చేసినా అది ఏపీ నుంచే ప్రారంభమవుతుందన్న ఎంపీ అంబికా

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

ఇక నుంచి నగరంలో మారుమూలన ఉన్న ఇంటి వరకు చెత్త తరలించే ఎలక్ట్రానిక్ వాహనాలు వస్తాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరపాలక సంస్థకు ప్రభుత్వం కేటాయించిన ఈ-ఆటోలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, ఎంహెచ్ఓ రాజా రవీంద్ర చౌదరితో పాటు మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థకు మొత్తం 62 వాహనాలను ప్రభుత్వం కేటాయించగా.. తొలి విడతగా 15 వాహనాలు వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనతో కాలుష్య రహిత చెత్త వాహనాలను తీసుకొచ్చారన్నారు. ఈ-వాహనాల ద్వారా నగరంలో చిన్న చిన్న సందుల్లో కూడా వెళ్లే సౌలభ్యం ఉంటుందన్నారు. ప్రజలంతా సహకరించి ఈ-వాహనాలకు చెత్త అందజేయాలని కోరారు .గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కోటి 50 లక్షల టన్నుల చెత్తను పెట్టి పోయిందని విమర్శలు చేశారు. దీనిని తొలగించేందుకు గత అక్టోబర్ రెండవ తేదీ నుంచి చర్యలు చేపట్టారని.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల చెత్త నిలువలు లేకుండా చేశారన్నారు. అనంతపురం నగరంలో డంపింగ్ యార్డ్ లో మూడు లక్షల టన్నుల చెత్త పెట్టి పోయారని.. ఇప్పటికి రెండు లక్షల టన్నుల చెత్తను తొలగించామని.. త్వరలోనే మిగిలింది కూడా పూర్తి చేస్తామన్నారు. ఇదే స్థానంలో 15 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ తీసుకొస్తామని చెప్పారు. దీని ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా శుద్ధి చేసి.. ఎరువుగాను, సిమెంట్ పరిశ్రమలకు తరలించే విధంగా చూస్తామన్నారు. అదే సమయంలో ఇక్కడ ఒక అందమైన పార్కును కూడా తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రజా వ్యవస్థను మొత్తం నాశనం చేసి వెళ్లిపోయారని.. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్నింటిని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వెనుకబడిన రాయలసీమను రైజింగ్ రాయలసీమగా మారుస్తూ ప్రాంతానికి అనుగుణంగా పరిశ్రమలు తీసుకొస్తున్నారని.. ఇప్పటికే నాలుగు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ కార్యక్రమైనా.. అది ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభమవుతుందని.. ముఖ్యమంత్రులు చంద్రబాబుకు ఉన్న విజన్ కు నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ కాలుష్యరహితంగా ఉండేవిధంగా ఎలక్ట్రానిక్ వాహనాలను తీసుకొచ్చారన్నారు. ఈ-వాహనాలు మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి చెత్త సేకరిస్తాయన్నారు. ప్రజలంతా దీనికి సహకరించాలన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పేరుతో ప్రతివారం వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈ నెల 17 నుంచి నెలరోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో అనంతపురం ఒక స్వచ్ఛమైన, సుందరమైన అనంతగా మారుతోందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు భవాని రవికుమార్, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# డిఆర్ఓ చేతుల మీదుగా సర్టిఫికెట్, అవార్డ్ అందుకున్న శ్రీవారి సేవకులు









అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

అనంతపురం పట్టణంలో నిత్యం పలు సేవా కార్యక్రమాలు లో భాగంగా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం 8 సంవత్సరాలుగా నిర్విరామంగా జరుపుకున్న విషయం తెలిసిందే. ఇది క్రమంలో హ్యూమన్ రైట్స్ వారు శ్రీవారి సేవలను గుర్తించి 25 మందికి సర్టిఫికెట్లు అవార్డులు పంపించడం జరిగింది. ఈరోజు ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఛాంబర్ లో డిఆర్ఓ చేతుల మీదుగా ప్రతి ఒక్కరు సర్టిఫికెట్లు అందుకోవడం జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ మునుముందు శ్రీవారి సేవలతో మంచి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ మాకు అవకాశం కల్పించిన హ్యూమన్ రైట్స్ డి ఆర్ ఓ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోడు చాలా సంతోషదాయకం. శ్రీవారి సేవకులు రాంప్రసాద్, రామ్మూర్తి , ప్రసాద్ , అనిల్, శివ , ప్రకాష్, సురేష్, సాయి, శ్రీనివాస్, సంతోష్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నాయకుల దాడిలో గాయపడిన టీడీపీ నాయకుడు ఆదినారాయణ రెడ్డికి హరీష్ బాబు పరామర్శ

-దాడి ఘటనపై పోలీసు ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ చర్చ

-నేరస్థులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్ష పడేలా చూస్తాం

--- మంత్రి సత్యకుమార్ యాదవ్

-బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.. అధైర్యపడవద్దు

--- మంత్రి సత్యకుమార్ యాదవ్

-ఆదినారాయణ రెడ్డి కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19:--

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, సూచన మేరకు బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదినారాయణ రెడ్డిని శనివారం ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పరామర్శించారు. ఇటీవల జరిగిన వైఎస్సార్సీపి నాయకుల దాడిలో గాయపడిన ఆదినారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని హరీష్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెబుతూ, కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హరీష్ బాబు భరోసా ఇచ్చారు. అనంతరం హరీష్ బాబు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారితో ఫోన్‌లో ఆదినారాయణ రెడ్డి గారిని, వారి కుటుంబ సభ్యులను మాట్లాడించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడి పరామర్శించారు. జరిగిన ఘటనపై ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ఘటనకు సంబంధించిన విషయాలను పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, దాడికి బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నేరస్థులకు శిక్ష పడేలా చూస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ కారణాలతో ఎవరైనా దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ప్రజల భద్రతకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హరీష్ బాబు తెలిపారు.



# రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఘనంగా జరిగిన శ్రీ సిద్ధి బుద్ధి అమ్మవారల ఒడి బియ్యం కార్యక్రమం

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా జీసస్ నగర్ లోని వినాయక మండపంలో గల సిద్ధి,బుద్ధి, అమ్మవార్ల 27 వారం ఘనంగా జరిగింది.




అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లక్ష్మీ సహస్రనామ పారాయణం విష్ణు సహస్రనామ పారాయణం దీపాలతోలి పూజ ఖడ్గమాల, మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం మొదటి శుక్రవారం శుక్రవారం పురస్కరించుకొని సిద్ధి బుద్ధి అమ్మవార్లకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఒడి బియ్యం పెట్టీనారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్ని శాస్త్రోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి.శ్యామల జ్యోతి లక్ష్మిసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు కుటుంబానికి అండగా హరీష్ బాబు

-ఈ కష్ట సమయంలో ఒంటరిగా భావించవద్దు.. మీకు మేమున్నాం..

-బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. అధైర్యపడవద్దు..

-క్షతగాత్రులను పరామర్శించిన హరీష్ బాబు.. మెరుగైన వైద్యం అందిస్తాం..

-హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19:--

ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో శారదానగర్‌కు చెందిన తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురైన నేపథ్యంలో, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శనివారం చిన్నారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. చిన్నారి వర్షిత పోస్టుమార్టం ప్రక్రియను పూర్తి చేయించడంతో పాటు, అనంతరం దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటూ వారికి ధైర్యం కల్పించారు. చిన్నారి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన హరీష్ బాబు, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, వారికి ప్రభుత్వం మరియు మంత్రి సత్యకుమార్ యాదవ్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడి ధర్మవరం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను హరీష్ బాబు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు, వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, వైద్య చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... చిన్నారి వర్షిత మృతి అత్యంత బాధాకరమని, ఈ ఘటన తమను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయంలో వారు ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు కూడా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి వారికి ధైర్యం కల్పించడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని హరీష్ బాబు పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటనపై గ్రామ గ్రామాన చర్చ

-ప్రతి గ్రామం నుంచి తరలివచ్చేలా శ్రేణులు సన్నాహకాలు

-లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దామన్న పరిటాల సునీత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు నియోజకవర్గ పర్యటనపై గ్రామ గ్రామాన చర్చ మొదలైంది. లోకేష్ పర్యటనకు తరలివచ్చేలా టీడీపీ శ్రేణులు భారీగా సన్నాహకాలు చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం రూరల్, ఆత్మకూరు మండల నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈనెల 22న మంత్రి లోకేష్ పర్యటనకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే సునీత వివరించారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని.. నాయకులు ఎమ్మెల్యేతో అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ ఉండటంతో చాలా మందిలో ఆసక్తి ఏర్పడిందన్నారు. ఆ కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ పర్యటనకు ఎంత మంది వచ్చినా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కార్యకర్తలను గ్రామం నుంచి తీసుకొచ్చి.. తిరిగి వారు ఇంటికి చేరే వరకు నాయకులే బాధ్యత తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఎంత బలంగా ఉందనేది.. ఈ పర్యటన ద్వారా తెలియజేద్దామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## అయ్యప్ప ఆలయానికి 10 సెంట్ల స్థలం

-మంత్రి సవితమ్మకు భక్తుల కృతజ్ఞతలు




పెనుకొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

పట్టణంలోని జీఐసీ కాలనీలో శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయానికి అవసరమైన స్థలం కేటాయించాలని గతంలో అయ్యప్ప స్వామి భక్తులు, సేవా సమితి సభ్యులు రాష్ట్ర మంత్రి సవితమ్మను కలిసి విజ్ఞప్తి చేశారు.భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి సవితమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి ఆలయ అవసరాల కోసం 10 సెంట్ల స్థలాన్ని కేటాయించేలా చర్యలు చేపట్టారు. అధికారుల పరిశీలన అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇందుకు సంబంధించిన పత్రాలు జారీ కావడంతో మంత్రి సవితమ్మ వాటిని అయ్యప్ప స్వామి భక్తులకు అందజేశారు.భక్తుల విజ్ఞప్తిని మన్నించి అధికారులతో మాట్లాడి స్థలం కేటాయింపునకు కృషి చేసిన మంత్రి సవితమ్మకు శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి మంత్రి అందించిన సహకారం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్..




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

– ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగర పరిధిలోని పంగల్ రోడ్డు లోని అనంత టౌన్షిప్ లో పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజల్లో, వినియోగదారుల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏపీఎస్పిడిసిఎల్ అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు, వినియోగదారులు పాల్గొన్నారు. – ఈ సందర్భంగా ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి 19వ తేదీ పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పథకానికి 5.75 శాతం వార్షిక వడ్డీతో ఆయా బ్యాంకుల ద్వారా రుణాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే నమోదైన సౌర ప్యానెల్ విక్రేతలు ఈ సమావేశంలో పాల్గొని మహిళా సంఘాలు మరియు వినియోగదారులకు ఈ పథక ప్రయోజనాలను వివరించామన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి ప్యానెల్‌లను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం అన్నారు. అలాగే, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో ఉన్న 42 మంది వెండర్లకు ప్రతి నెల కనీసం 50 యూనిట్ల సౌర ప్యానెల్లు/ఇన్వర్టర్లు ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పన్ను తగ్గింపు వల్ల ప్రజలకు లభించే ఆర్థిక లబ్ధులను మరియు పర్యావరణ హితమైన సౌర విద్యుత్ వినియోగ ప్రయోజనాలను వివరించామన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతిపై ఢిల్లీలో మంత్రి పయ్యావుల ప్రసంగం



**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

– వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక వ్యూహాలు, పెట్టుబడుల సమీకరణ, రాష్ట్రాల ఆర్థికాభివృద్ధి వంటి కీలక అంశాలపై ఢిల్లీలో నిర్వహిస్తున్న 'Financing Indiaµs Journey Towards Viksit Bharatµ కాన్ఫరెన్స్‌లో రెండో రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. – కేంద్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ గారి అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం, ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగించారు. – పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఈ సందర్భంగా వివరించారు.

## అక్టోబర్ 23వ తేదీన జిల్లా కేంద్రంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ..

**-ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**

**- ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**-నగరంలోని జేఎన్టీయూలో ముందస్తుగా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ, జిల్లా కలెక్టర్..**







**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

– అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT – 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించబోతుండగా, ఇందుకు సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఏపీఈడిబి) సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం సిఐఐ భాగస్వామ్య సదస్సు – 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, అతిథి గృహంలో ముందస్తుగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. – ఈ సందర్భంగా ఏపీఈడిబి సీఈఓ మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో కార్యక్రమానికి వచ్చే డెలిగేట్స్, వీఐపీల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేఎన్టీయూలో ఆడిటోరియం అందంగా కనిపించాలని, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ముందుగానే పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, జేఎన్టీయూ అతిథి గృహం, తదితర ప్రాంతాల్లో పర్యటించి సీఈఓ పలు సూచనలు జారీ చేశారు. – ఈ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకి అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలను ప్రదర్శించడం, పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం, మరియు ప్రాంతీయ ఎంఎస్ఎంఈలు మరియు పరిశ్రమలను జాతీయ మరియు ప్రపంచ భాగస్వాములతో అనుసంధానించడం చేపట్టనున్నారు. – ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ మేనేజర్ అనంత్, ఏపీఐఏసీ జెడ్ఎం నాగకుమార్, జేఎన్టీయూ విసి సుదర్శన్ రావు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో ప్రేమంతకుమార్, తహసీల్దార్ రాజా, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, భూ సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఫోకస్

**-తన దృష్టికి వచ్చిన వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశం**

**-క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత ప్రజా దర్బార్**

**-రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.1.50లక్షల సాయం**

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**





గ్రామాల్లో విద్యుత్, భూ సమస్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు ఓపిగ్గా విన్నారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, పింఛన్లు వంటి వాటి మీద అర్జీలు వచ్చాయి. కొన్ని చోట్ల విద్యుత్ సమస్య ఉందని చెప్పడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు. అసలే నీరు తక్కువగా ఉందని.. వ్యవసాయానికి అంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. సమస్య తెలిసిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పదించాలన్నారు. భూముల సమస్యలపై కూడా ఎమ్మెల్యే సునీత ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. కింది స్థాయిలో పరిష్కరించదగ్గ వాటిపై కూడా నిర్లక్ష్యం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏ విభాగంలో సమస్య పరిష్కారమవుతుందనేది చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నింటికీ పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో రెవెన్యూ, విద్యుత్ సమస్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశిలిస్తున్నట్టు చెప్పారు. ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా చేస్తున్నామన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పింఛన్ల చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేసే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

**-రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి సాయం**

రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సునీత చొరవతో ఆర్థిక సాయం అందింది. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన జి.సుధాకర్ రెడ్డి నాలుగేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి కుటుంబ పరిస్థితి వివరించగా.. వారు తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష 50వేల రూపాయలను మంజూరు చేశారు. శనివారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో సుధాకర్ రెడ్డి సతీమణి రాణికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు.

## వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

– నగరంలోని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శనివారం వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు ఏఐ ఆధారిత పన్నుల విధానాన్ని వాణిజ్య పన్నుల శాఖ వివరించింది. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ యొక్క సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన జుణ నెక్స్ట్ జెన్ పోర్టల్, ఆంధ్రప్రదేశ్ గురించి సవివరంగా ప్రదర్శించారు. ఈ పోర్టల్ డిపార్ట్‌మెంట్ మరియు పన్ను చెల్లింపుదారుల కోసం రిజిస్ట్రేషన్, రిటర్న్ ఫైలింగ్, పరిశీలన మరియు రికవరీ విధులను ఎలా సులభతరం చేసిందో జిల్లా కలెక్టర్ కు వివరించారు. – ఇందులో భాగంగా ప్రత్యేకంగా మూడు ఏఐ–సామర్థ్యం గల మాడ్యూళ్ల పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. Ax రిటర్న్ స్క్రూటినీ మాడ్యూల్ పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన రిటర్న్‌లను స్వయంచాలకంగా విశ్లేషిస్తుంది, GSTR-1, GSTR-3B, GSTR-2A/2B మరియు ఇ–వే బిల్ డేటాలోని వ్యత్యాసాలను మరియు అసాధారణతలను గుర్తిస్తుంది, మరియు అధికారుల కోసం రిస్క్–ఆధారిత స్క్రూటినీ అవుట్‌పుట్‌లను రూపొందిస్తుంది. ఈ మాడ్యూల్ మాన్యువల్ శ్రమను గణనీయంగా తగ్గిస్తుంది మరియు స్క్రూటినీ ప్రక్రియకు నిష్పాక్షికతను, ఏకరూపతను తీసుకువస్తుంది. +ూ బకాయిల ఆస్తి సమాచార మాడ్యూల్, ఇది బకాయిపడిన డీలర్ల యొక్క చరాచర ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని పలు వనరుల నుండి ఏకీకృతం చేస్తుంది. దీనివల్ల అధికారులు జప్తు చేయదగిన ఆస్తులను గుర్తించి, నిర్ధారిత బకాయిల వసూలును ఒక నిర్దిష్ట లక్ష్యంతో, కాలపరిమితిలోగా చేపట్టగలుగుతారు. ©>·ఢ AI మాడ్యూల్, సంబంధిత శాసన నిబంధనలు, సర్క్యులర్‌లు మరియు కేసు చట్టాలను తిరిగి పొందడం ద్వారా, మరియు కౌంటర్–అఫిడవిట్‌లు మరియు ప్రత్యుత్తరాల తయారీకి మద్దతు ఇవ్వడం ద్వారా అధికారులకు వ్యాజ్యపు పనిలో సహాయపడుతుంది, తద్వారా గౌరవనీయ హైకోర్టు మరియు అప్పీలేట్ అధికారుల ముందు డిపార్ట్‌మెంట్ యొక్క రక్షణ నాణ్యతను మరియు సమయపాలనను మెరుగుపరుస్తుంది. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి మాడ్యూల్ పనితీరుపై అధికారులతో సంభాషించి, అనంతపురము డివిజన్‌లో పరిశీలన పరిధి, బకాయిల వసూలు మరియు వ్యాజ్యాల పరిష్కారం పరంగా సాధించిన ఫలితాల గురించి ఆరా తీశారు. ఈ చొరవను అభినందిస్తూ, పన్నుల పరిపాలనలో కృత్రిమ మేధ వినియోగం పారదర్శకత, సామర్థ్యం మరియు జవాబుదారీతనం దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని, అలాగే డేటా ఆధారిత



అమలు జిల్లా ఆదాయ స్థితిని బలోపేతం చేస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆదాయ వసూళ్లను పెంచడానికి మరియు బకాయిల సకాల వసూలును నిర్ధారించడానికి ఈ సాధనాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ) పి.మౌనిక, అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ) కె.రాకేష్, కళ్యాణదుర్గం అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ) బి.సునీత మాడ్యూళ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము డివిజన్‌కు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లులు, పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**- నగరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**





అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని బరమప్ప వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం పోషణ్ మాహ్ (జాతీయ పోషకాహార నెల) వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించారు. ఇందులోభాగంగా పోషకాహార మరియు సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి బాలింతలు మరియు స్థానిక లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా ముచ్చటించారు. తల్లులు మరియు పిల్లల హిమోగ్లోబిన్ (Hb) స్థాయిలను తనిఖీ చేయడం, పిల్లల బరువులను ట్రాక్ చేయడం, మరియు అంగన్‌వాడీ కేంద్రం (AWC) యొక్క సమగ్ర పనితీరును సమీక్షించడం వంటి ముఖ్యమైన విషయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిజిటల్ వ్యాప్తి ప్రయత్నాలను కూడా పరిశీలించారు. ప్రీస్కూల్ గ్రూపుల (PP1 మరియు PP2) వాట్సాప్ గ్రూపులలో రెగ్యులర్ మెసేజింగ్ మరియు అప్‌డేట్‌లు (RLM) చురుకుగా షేర్ చేయబడుతున్నాయో లేదో తనిఖీ చేశారు. అలాగే పిల్లల బరువులను ఖచ్చితంగా కొలవడానికి ఉపయోగించే ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను (SOూ) జిల్లా కలెక్టర్ సమీక్షించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ మాహ్ యొక్క ప్రధాన పోషకాహార మరియు సామాజిక విలువలపై తెలియజేశారు. దైనందిన ఆహారంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలన్నారు. తాజా, వేడి మరియు స్థానికంగా తయారు చేసిన భోజనాన్ని తీసుకోవాలన్నారు. సమాజ భాగస్వామ్యాన్ని మరియు సంస్థాగత బాధ్యతను పెంపొందించుకోవాలని, ప్రజా సంక్షేమంపట్ల సామూహిక బాధ్యతను హైలైట్ చేస్తూ, "మన అంగన్‌వాడీ, మన బాధ్యత" అని పేర్కొన్నారు. తల్లులు, పిల్లల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి ప్రతి ఒక్కరూ ఈ కేంద్రంపై బాధ్యత తీసుకోవాలన్నారు. – ఈ తనిఖీ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సాజిదా బేగం, అనంతపురం అర్బన్ సీడీపీవో సి.లలితమ్మ, సూపర్‌వైజర్ హేమలత, మరియు స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కమీషనర్

**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :**

అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు ఈరోజు సాయంత్రం తన ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేశారు: – పారిశుధ్యానికి సంబంధించిన పనులన్నీ వేగవంతం చేయాలని, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు అవసరమైన పనిముట్లు అందించాలని, అవసరమైన ప్రతిపాదనలు తయారుచేసి నిబంధనల మేరకు ఆమోదం పొందాలని ఆదేశించారు. – శానిటేషన్ పరికరాల కొనుగోలు, పంపిణీకి సంబంధించిన రిజిస్టర్లన్నీ నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. – పాడైపోయిన కాంపాక్ట్ డంపర్ బిన్లకు చక్రాలు మొదలగు మరమ్మతులు చేయించాలని, పూర్తిగా పనిచేయని వాటిని ఒకచోట చేర్చి నిబంధనల మేరకు వేలం ద్వారా విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. – నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిబంధన మేరకు నిర్ణీత గడువు లోపల పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అందరూ ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. – నగరంలో అభివృద్ధి కార్యక్రమాలలో ూజ, ూు సబ్ ప్లాన్ మరియు మైనార్టీలకు నిబంధనల మేరకు



నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. – ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు మెరుగైన ప్రజా సేవలు అందించాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటసుబ్బయ్య, ఇన్చార్జి ఏ.ఈ లు ముఖేష్, భగీరథ రెడ్డి, రజాక్, కళ్యాణ్, చక్రవర్తి, ఇర్ఫాన్, అమృత్, పురుషోత్తం, చర్విత్, సయ్యద్ బాషా, డ్రాఫ్ట్స్ మెన్ శరత్ మరియు శానిటేషన్ సెక్రటరీ ప్రదీప్ హాజరు కావడం జరిగినది.

## 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర'లో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**-'గ్రీన్ స్పేస్' 'పబ్లిక్ టాయిలెట్' ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**మడకశిర, కదిలించే వార్త,సెప్టెంబర్,19:.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు శనివారం మడకశిర నగర పంచాయతీ పరిధిలో పర్యటించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మడకశిర నగర పంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద గ్రీన్ స్పేస్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన'పబ్లిక్ టాయిలెట్' లను కలెక్టర్ గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు, పట్టణాల ఆహ్లాదకరమైన వాతావరణానికి మొక్కల పెంపకం ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను అధికారులు, మున్సిపల్ సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. పట్టణాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే వీటి నిర్వహణను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర మున్సిపల్ కమిషనర్,మడకశిర తహసీల్దార్ ముకుంద,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,నగర పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర



# 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
-నూతన పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనలో చేతివాటానికి తావివ్వొద్దు
-చేనేతల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
-అర్హులందరికీ పెన్షన్లు ఇస్తాం.. ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వొద్దు
-నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
-కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చితే సహించేది లేదు
-అక్రమ వసూళ్లకు పాల్పడిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఇద్దరు ఉద్యోగులపై మంత్రి సవిత ఆగ్రహం
-తక్షణమే సస్పెన్షన్ చేయాలని ఆదేశం
-మంత్రి సవిత ఆదేశాల మేరకు రమణారెడ్డి, శీనా నాయక్ సస్పెన్షన్

అమరావతి/శ్రీసత్యసాయి, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

అమరావతి/శ్రీసత్యసాయి : 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎటువంటి అక్రమాలు, అవినీతి తావులేకుండా అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందజేసేలా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో నేతన్నల దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న చేతివాటంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో సదుద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న లక్ష్యాన్ని నీరు గార్చుతున్న అధికారులపై కొరడా ఝుళిపించారు. దరఖాస్తుల పరిశీలన పేరుతో వచ్చినోట్లకు కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకంపై అమలు తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...వాటి పరిశీలన గురించి ఆరా తీశారు. నూతన పెన్షన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16,521 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 84 వేలకుపైగా చేనేతలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.



-అర్హులందరికీ పెన్షన్లు ఇస్తాం

శ్రీసత్యసాయి, అనంతపురం సహా పలు జిల్లాల్లో దరఖాస్తు దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు తెలిసిందని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. చేనేతలందరికీ ఆర్థిక మేలు కలుగజేయాలన్నది సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం సహా పలు పథకాలను ఇటీవల ప్రారంభించారన్నారు. ఇపుడు 50 ఏళ్లు నిండిన చేనేతలకు నూతన పెన్షన్లు అందజేయాలని నిర్ణయించారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నీరుగార్చేలా కొందరు ఉద్యోగులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులొస్తున్నాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్హులైన ప్రతి నేతన్నకూ పెన్షన్ అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఎటువంటి అపోహలకు నేతన్నలు గురికావొద్దని, ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరంలేదని చేనేతలకు తెలిపారు. అర్హత ఉంటే ప్రభుత్వమే పెన్షన్ అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

-ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు దరఖాస్తుల పరిశీలన సమయంలో చేనేతల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని మంత్రి సవిత మండిపడ్డారు. తాము ఇచ్చే అనుమతులతోనే పెన్షన్లు వస్తాయంటూ డీవో రమణారెడ్డి, ఏడీవో శీనా నాయక్ నేతన్నల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి గండికొడుతున్న ఆ ఇద్దరు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాను ఆదేశించారు. చేనేతల నుంచి వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. అర్హులను గుర్తించే సర్వేలో రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల్లో పర్యటించి స్వయంగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఆ ఇద్దరు ఉద్యోగులనూ తొలగిస్తూ కమిషనర్ రేఖారాణి ఉత్తర్వులు జారీచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు పాల్గొన్నారు.

# రూ.1 కోటి CSR నిధులతో

## పెనుకొండలో రైతు బజార్ నిర్మాణం

- మొదటి దశలో 48 స్టాళ్లు.. రెండో దశలో 200 స్టాళ్ల ఏర్పాటు
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం: మంత్రి సవిత



పెనుకొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 19 :

పెనుకొండ : పట్టణ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెనుకొండ మార్కెట్ సమీపంలో రూ.1 కోటి CSR నిధులతో నిర్మించనున్న రైతు బజార్‌కు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గారితో కలిసి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా, ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండేలా రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి దశలో 48 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నామని, రెండో దశలో మరో 200 స్టాళ్లను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. పెనుకొండ పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇళ్ల పట్టాల విషయంలో ఎన్నికలకు ముందే 1,500 మందికి పట్టాలు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిరంతరం ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# పి.ఎ.బి.ఆర్ డ్యామ్ నుండి మడకశిర నియోజకవర్గానికి, తుంకుంట పారిశ్రామిక ప్రాంతానికి పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయాలి





-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
-శ్రీ నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా ప్రాజెక్టు (NSRDWP) పరిధిలోని సంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

మడకశిర, కదిలించే వార్త,సెప్టెంబర్,19:

శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పి.ఎ.బి.ఆర్ డ్యామ్ నుండి చివరి ఆయకట్టు గ్రామాలు, ప్రాంతాల వరకు నిర్దేశ పరిమాణంలో నిరంతరం నీటి సరఫరా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను తీవ్రంగా ఆదేశించారు. శ్రీ నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి సమగ్ర రక్షిత తాగునీటి పథకం (CPWS - NSRDWP) ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ (O&M) పనితీరును కలెక్టర్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా పథకానికి చెందిన ప్రధాన పంపింగ్ కేంద్రాలు మరియు సంపులైన అమరాపురం, బసవనపల్లి, కేకతి, మరియు మెలోయ్ సంపులను కలెక్టర్ నేరుగా సందర్శించారు. క్లియర్ వాటర్ పంపింగ్ మిషనరీ, మోటార్ల పనితీరు, హెచ్.టి విద్యుత్ ప్యానెల్ బోర్డుల స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం మరియు రోజువారీ పంపింగ్ వివరాలపై ఇంజనీరింగ్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ముఖ్య ఆదేశాలు & మార్గదర్శకాలు... మడకశిర నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి, చివరి ప్రాంత ఆవాసాలకు తాగునీటి కొరత రాకుండా పూర్తి సామర్థ్యంతో నీటిని పంపింగ్ చేయాలని స్పష్టం చేశారు. హిందూపురం పరిధిలోని తుంకుంట పారిశ్రామిక వాడకు నిర్దేశ కోటా ప్రకారం నిరంతరం నీటి సరఫరా అందేలా చూడాలన్నారు. పంపింగ్ కేంద్రాల్లో మోటార్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్లలో ఎలాంటి సాంకేతిక సమస్యలు వచ్చినా ఆలస్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేపట్టి, విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి నిల్వ సంపులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని మరియు ప్రతి సంప్ పైనా తప్పనిసరిగా మూతలు వేసి సురక్షితంగా ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అనంతరం స్థానిక ఆర్‌డబ్ల్యూ అతిథి గృహంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం (RWS&S) ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు నిర్వహణ ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ గారు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... "నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి పథకం జిల్లాలోని ప్రజల తాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైనది. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పైప్‌లైన్ లీకేజీలు, వాల్వ్ సమస్యలను తక్షణమే సరిదిద్దాలి. నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించినా లేదా అంతరాయం కలిగించినా సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. ఈ తనిఖీలు మరియు సమీక్ష సమావేశంలో మడకశిర ఆర్డీఓ ప్రసన్న లక్ష్మి, మడకశిర తహసీల్దార్ ముకుంద,ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్,జిల్లా ఇంజనీరింగ్ అధికారులు, ఈఈ, డివిజనల్ డిప్యూటీ ఈఈలు, ఏఈలు, రెవెన్యూ అధికారులు మరియు నిర్వహణ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్ములబండ ప్రభుత్వ పట్టు పరిశ్రమ ఫారంను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



గుడిబండ, కదిలించే వార్త,సెప్టెంబర్,19:

శ్రీ సత్యసాయి జిల్లా, గుడిబండ మండలం, జమ్ములబండ గ్రామంలోని ప్రభుత్వ పట్టు పరిశ్రమ (సెరికల్చర్) ఫారంను జిల్లా కలెక్టర్ ఈరోజు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంలో భాగంగా ఫారంలో సాగు చేస్తున్న వన్య పట్టుపురుగుల ఆహార మొక్కల పెంపకాన్ని కలెక్టర్ గారు సమగ్రంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా టస్సర్ పట్టు పురుగులకు ఆహారమైన 'టెర్మినేలియా అర్జున' 'టెర్మినేలియా టొమెంటోసా' మొక్కలతో పాటు, మూగా పట్టు పురుగుల ఆహార మొక్కలైన 'సోమ్', 'సోలు' మొక్కల సాగు మరియు వాటి నిర్వహణ పద్ధతులను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ ఆహార మొక్కల అభివృద్ధిని 'రాజారాం' కార్యక్రమం కింద మడకశిర డివిజన్ పట్టు పరిశ్రమ సిబ్బంది చేపట్టారు. ఈ మొక్కల వరుసల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో భూసారాన్ని పెంచేందుకు, తేమను కాపాడేందుకు వివిధ రకాల విత్తనాలతో 'నవధాన్య' (వర్షకాలానికి ముందే పొడి విత్తనాలు చల్లే పద్ధతి) పాటించడాన్ని అధికారులు కలెక్టర్ గారికి చూపించారు. మడకశిర డివిజన్ సెరికల్చర్ సిబ్బంది చేపట్టిన క్షేత్రస్థాయి అభివృద్ధి పనులపై కలెక్టర్ గారు సంతృప్తి వ్యక్తం చేస్తూ, వారి కృషిని అభినందించారు. టస్సర్, మూగా ఆహార మొక్కల పెంపకం మరియు వన్య పట్టు పురుగుల పెంపకానికి సంబంధించి భవిష్యత్తు ప్రణాళికలతో పాటు దశలవారీ పురోగతి నివేదికను త్వరగా సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ సంచాలకులు (ADS - eT&FE%S) ఎ. హనుమంతరాయ జిల్లా కలెక్టర్ గారికి వన్య పట్టు పురుగుల పెంపకం మరియు ఆహార మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంలో "రాజారాం" పాటు సెరికల్చర్ ఆఫీసర్ (SO), అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ (ASO) మరియు క్షేత్రస్థాయి పట్టు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా శిశుగృహంలోని అనాథ పిల్లలకు సంబంధీకులు ఆధారాలతో కలవాలని పిలుపు

-పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,19:

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శిశుగృహంలో సంరక్షణలో ఉన్న ఇద్దరు అనాథ బాలురకు సంబంధించి వారి తల్లిదండ్రులు లేదా రక్తసంబంధీకులు తగిన ఆధారాలతో సంప్రదించాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి ప్రమీల ప్రకటనలో తెలిపారు. ప్రకటన విడుదల చేసిన తేదీ (19.09.2026) నుండి 30 రోజులలోపు సంబంధిత ఆధారాలతో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఎవరూ రాకపోతే, బాలల న్యాయ చట్టం-2015 మరియు దత్తత నియమ నిబంధనలు-2022 ప్రకారం బాలల సంక్షేమ సమితి ద్వారా వారిని అనాథలుగా ప్రకటించి అర్హులైన దత్తత కోరు తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లల వివరాలు: మొదటి బాలుడు: వయస్సు 3 నెలలు రెండవ బాలుడు: వయస్సు 1 నెల 15 రోజులు

# పీఎండీఎస్ సాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

మడకశిర, కదిలించే వార్త,సెప్టెంబర్,19:

శ్రీ సత్యసాయి జిల్లా శనివారం మడకశిర,అమరాపురం మండలాల్లో పర్యటించి పలు వ్యవసాయ, ఉద్యానవన పంటలను పరిశీలించారు. మడకశిర మండలం కదిరేపల్లి గ్రామంలోని పొలాల్లో సాగు చేసిన రాగి పంటను అధికారులతో పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ పంట దిగుబడి, సాగు విధానం, నీటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన చిరుధాన్యాల సాగు వైపు రైతులు మొగ్గు చూపడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అమరాపురం మండలం బసవనపల్లి గ్రామంలో రైతు పుష్పలత (భర్త: శంకరప్ప) కు చెందిన వక్క తోటలో 'పీఎండీఎస్' (PMDS) విధానంలో చేపట్టిన సాగును జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులందరూ పీఎండీఎస్ విధానాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. పీఎండీఎస్ విధానం వల్ల కలిగే ప్రయోజనాలను కలెక్టర్ వివరించారు. పీఎండీఎస్ విధానంలో విత్తనాలను 'పెల్లెటైజేషన్' చేయడం వల్ల వాటికి రక్షణ కవచం ఏర్పడి, వర్షాలు పడినప్పుడు సులభంగా మొలకెత్తుతాయి. నేలలోని తేమ ఆవిరి కాకుండా ఈ విధానం మల్చింగ్ తరహాలో పనిచేస్తుంది. దీనివల్ల నేలలోని పోషకాలు ఆవిరి కాకుండా మొక్కలు తీవ్రత తగ్గుతుంది. పొలంలో ఏడాది పొడవునా (365 రోజులు) పచ్చదనం (గ్రీన్ కవర్) నిలిచి ఉంటుంది. ఈ సాగు ద్వారా కూరగాయలు, ఆకుకూరల ఉత్పత్తి జరిగి రైతులకు అదనపు ఆర్థిక లబ్ధి చేకూరుతుంది. అంతేకాకుండా పశువులకు మంచి మేత లభిస్తుంది. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు అవసరమైతే వక్క పొలాల రైతుల సహాయంతో పంటలకు కనీసం ఒక 'రక్షక తడి' అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో మడకశిర, అమరాపురం తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



# తాగునీటి సమస్యల పరిష్కారానికి ఈ నెల 21న "డయల్ యువర్ కలెక్టర్"

-ప్రజలు తమ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ గారి ఫోన్ నంబర్ 9032020868 కు సంప్రదించవచ్చు

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్, 19:

శ్రీ సత్యసాయి జిల్లా ప్రజల తాగునీటి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం కల్పించేందుకు ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుండి 10.30 గంటల వరకు "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఆర్ఓ కొండయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఏ గ్రామం, మండలం లేదా పరిసర ప్రాంతాల్లో తాగునీటికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, ప్రజలు నేరుగా జిల్లా కలెక్టర్ ఫోన్ నంబర్ 9032020868 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకుని సత్వర పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710